
# మిర్యాలగూడ లో మంగ్లీ హంగామా



నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 05, మే 2025 16 పేజీలు

# బీఆర్ఎస్ నిర్లక్ష్యంతో సాగునీటి రంగం నిర్వీర్యం

10లో...

- నది జలాల పంపినీలో తెలంగాణకు అన్యాయం...
- మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి. జిల్లాలో 80శాతం ధాన్యాన్ని కొనుగోలు చేశాం..
- సన్న బియ్యం పథకం దేశానికే ఆదర్శం.:
- మంత్రి కోమటిరెడ్డి.ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశంలో పాల్గొన్న మంత్రులు

మిర్యాలగూడ. ప్రభాతవార్త:

టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులను పట్టించుకోకుండా సాగునీటి రంగాన్ని నిర్వీర్యం చేసిందని, దానిని సరి చేసి తెలంగాణకు న్యాయం జరిగే విధంగా బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన






# విచారణలో వెలుగు చూస్తున్న అవినీతి చిట్టాలు

8లో...

-అడ్డగోలు నిధుల హస్తం ఎవరిదో ..!

- సొసైటీల అక్రమాలపై కొనసాగుతున్న విచారణ
- సివిల్‌వర్క్‌ల పేరిట లక్షలు స్వాహా
- చేసింది గోరంత ... ఎత్తింది కొండత
- చేయని పనుల రికార్డులపై కూపీ లాగాల్సిందే
- పెట్రోల్ బంకుల పేరిట భారీ స్కాములు
- లక్షలు విలువ చేసే గన్నీ బ్యాగులు మాయం
- అడ్వాన్స్‌ల పేరిట లక్షలు డ్రా
- ఏడాది తరువాత యంబీల రికార్డులు
- విచారణలో విస్తుపోయే నిజాలు
- పాలకవర్గ సభ్యులే కాంట్రాక్టర్‌లు
- కొనసాగుతున్న విచారణ తీరుపై నిఘా పెట్టిన డీసీసీబీ చైర్మన్

భువనగిరి, ప్రభాతవార్త :

సహకార వ్యవస్థకే మచ్చ తెచ్చే తరహాలో కొన్ని సహకార కేంద్రాల నిర్వహకులు అందిన కాడికి అడ్డగోలుగా నిధులను స్వాహా చేస్తున్నారు. రైతు ప్రయోజన కార్యక్రమాల్లో గ్రామాల్లో ఆదర్శంగా నిలవాల్సిన సహకార సంఘాలు ఉమ్మడి నల్గొండ జిల్లాలోని కొన్ని సహకార సంఘాలు అబాసుపాలు అవుతున్నాయి.

# దాన్యపు రాసులతో కళకళలాడిన రాష్ట్రం

- తాటిపాముల గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాల్లో మంత్రులు తుమ్మల, ఉత్తమ్

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

జన్మనిచ్చిన తాటిపాముల గ్రామ రుణాన్ని ఏనాడు మర్చిపోను అని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామం లో 20 కోట్ల రూపాయలతో నిర్మించే యస్వంతపూర్ వాగుపై చెక్ డ్యామ్, రెండు వరసల వంతెన, 1 కోటి రూపాయలతో సిసి రోడ్లు,1 కోటి రూపాయలతో డ్రైనేజి నిర్మాణ పనులకి శంఖుస్థాపన కార్యక్రమం లో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటో గ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ లతో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కొరకు వాగుపై 20 కోట్ల రూపాయలతో చెక్ డ్యామ్ నిర్మిస్తున్నామని, దేవాదుల చివరి ప్యాకెజ్ నుండి చెన్నూరు రిజర్వాయర్ నుండి సాగునీరు తాటిపాముల మీదుగా తిరుమలగిరి తరలిస్తామని తెలిపారు.

2 లో..



# నీట్ పరీక్ష ప్రశాంతం

16లో...

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

సూర్యాపేటలో ఆదివారం నిర్వహించిన నీట్ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తెలిపారు.కలెక్టర్ ఏప్పటిక ప్పుడు నీట్ పరీక్ష నిర్వహణ విధా నం,విద్యార్థుల హాజరు వివరాలను అధికారుల



# మహనీయులను స్మరించుకోవాలి

16లో...



# సంక్షేమంతోనే.. సాధికారిత

2 లో..

- మహిళల జీవితాలలో వెలుగులు నింపడం ప్రభుత్వ లక్ష్యం
- మహిళల ఆర్థిక స్వాలంబనకే వడ్డీ లేని రుణాలు
- రూ2 .30 కోట్ల కళ్యాణాలక్ష్మి ,షాధిముబారక్ చెక్కుల పంపిణీ

హుజూర్ నగర్ (గరిడేపల్లి ) మే4, ప్రభాత వార్త :

సంక్షేమంతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమా ద ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. హుజుర్ నగర్ లోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం లో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని 231 మంది లబ్ధిదారులకు రెండు కోట్ల ముప్పయి లక్షల రూపాయల విలువైన కల్యాణలక్షీ ్ర, షాధి ముబారక్ చెక్ లను లబ్ధిదారులకు అందజేశారు.



# సంక్షేమంతోనే......సాధికారత సాధ్యం మంత్రి ఉత్తమ్

### మహిళల జీవితాలలో వెలుగులు నింపడం ప్రభుత్వ లక్ష్యం

### మహిళల ఆర్థిక స్వాలంబనకే వడ్డీ లేని రుణాలు

### రూ2 .30 కోట్ల విలువైన కళ్యాణాలక్ష్మి ,షాధి ముబారక్ చెక్కుల పంపిణీ

*హుజూర్ నగర్ (గరిడేపల్లి )*

*హుజూర్ నగర్ రూరల్, మే4, ప్రభాత వార్త :*

సంక్షేమంతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమా ద ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. హుజుర్ నగర్ లోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం లో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని 231 మంది లబ్ధిదారులకు రెండు కోట్ల ముప్పయి లక్షల రూపాయల విలువైన కల్యాణలక్ష్మీ ్ర, షాధి ముబారక్ చెక్ లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల జీవితాల్లో వెలుగులు నింపే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు ముందుకెళ్తుందని తెలిపారు. మహిళలు ఆర్థిక స్వలంబన సాధించేందుకు వారిని సంపన్నులుగా చేసేందుకే వడ్డీలేని రుణాలు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షి ంచారు. మహిళల సంక్షేమం ప్రభుత్వం ప్రత్యేకంగా పలు పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు .యువతకు టెక్నికల్ రంగం లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నియోజకవర్గకేంద్రంలో ఐటిఐ తో పాటు అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్ ను నెలకొల్పినట్లు ఆయన వివరించారు. పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి ప్రభుత్వ కళాశాలలో మెరుగైన సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. దీనికోసం హుజుర్ నగర్ లో రూ 7.50 కోట్ల వ్యయంతో జూనియర్ కళాశాల భవనం,రూ4.50 కోట్లతో డిగ్రీ కళాశాల భవనాలను నిర్మిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ తెలిపారు . హుజుర్ నగర్ , కోదాడ నియోజకవర్గాల్లో ని ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర జనాభాలో 84 శాతం పేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చారిత్రాత్మకమైన నిర్ణయంగా అభివర్ణించారు. హుజుర్ నగర్ , కోదాడ ప్రాంతాలను సస్యశ్యామలం చేసేందుకే వేల కోట్ల వ్యయంతో ఎత్తిపోతల పథకాలను నిర్మిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అందుకు అవసరమైన భూమిని సేకరించి పనులు ప్రారంభించి నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆయకట్టు లోని చివరి మడి వరకు సాగు నీరు అందించడమే లక్ష ్యంగా పెట్టుకుని పనిచేస్తున్నట్లు స్పష్టం చేశారు. మారుమూల గ్రామాల నుంచి ముఖ్య పట్టణాలకు రవాణా కోసం పెరుగుతున్న డిమాండ్ కు తగిన రీతిలో వందల కోట్లు వెచ్చించి శాశ్వత రహదారుల నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. నియోజకవర్గంలో ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించుకునేందుకు ఐదు లక్షల రూపాయలు అందించే ప్రక్రియ త్వరలోనే ప్రారంభం అవుతుందని ఉత్తమ్ ప్రకటించారు. హుజూర్ నగర్ మున్సిపాలీటి పరిదిలో రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన 2,000 ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు కేటాయించాలని అధికారులను ఆదేశించారు.లబ్దిదారులు హుజుర్ నగర్ పట్టణంతో పాటు మండలానికి చెందిన వారై ఉండాలని ఇళ్ల కేటాయింపులలో ఎటువంటి వత్తిడికి లొంగొద్దని పూర్తిగా పారదర్శకంగా ఉండాలని అదికారులకు సూచించారు . కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో జరుగుతున్న అభివృద్ధిలో ప్రతీ ఒక్కరు విధిగా భాగస్వామ్యం కావాలని మంత్రి ఉత్తమ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ మంత్రిప్రగడ రాధికా అరుణ్ కుమార్ దేశ్ ముఖ్ ,తన్నీరు మల్లిఖార్జున్ రావు ,భూక్యా మంజీనాయక్ ,ఎన్ వి సుబ్బా రావు ,దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ,మాలోతు మోతీలాల్ ,గుడెపు శ్రీనివాస్ , జక్కుల నరేందర్ యాదవ్ , ఆర్డీవో శ్రీనివాసులు , తహసీల్దార్ నాగార్జున రెడ్డి ,ఎంపీడీవో లావణ్య ,లబ్దిదారులు కాంగ్రేస్ పార్టీ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు .

# ధాన్యపు రాసులతో కళకళలాడిన రాష్ట్రం

### తాటిపాముల గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

### అభివృద్ధి పనుల శంకుస్థాపన

### కార్యక్రమాల్లో మంత్రులు తుమ్మల, ఉత్తమ్

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

జన్మనిచ్చిన తాటిపాముల గ్రామ రుణాన్ని ఏనాడు మర్చిపోను అని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామం లో 20 కోట్ల రూపాయలతో నిర్మించే యస్వంతపూర్ వాగుపై చెక్ డ్యామ్, రెండు వరసల వంతెన, 1 కోటి రూపాయలతో సిసి రోడ్లు,1 కోటి రూపాయలతో డ్రైనేజి నిర్మాణ పనులకి శంఖుస్థాపన కార్యక్రమం లో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటో గ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ లతో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కొరకు వాగుపై 20 కోట్ల రూపాయలతో చెక్ డ్యామ్ నిర్మిస్తున్నామని, దేవాదుల చివరి ప్యాకెజ్ నుండి చెన్నూరు రిజర్వాయర్ నుండి సాగునీరు తాటిపాముల మీదుగా తిరుమలగిరి తరలిస్తామని తెలిపారు. నా చిన్నతనంలో ఆ వాగుపై ఆడుకున్నామని గత జ్ఞాపకాలను గుర్తు చేశారు.నలమాద రాఘవరెడ్డి మాన మనిషిగా గ్రామం లో అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని 1 కోటి రూపాయలతో ఎంపిపిస్ పాఠశాల భవనం, 1 కోటి రూపాయలతో జడ్పీ హెచ్ ఎస్ భవనం మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. తన తండ్రి నలమాద పురుషోత్తం రెడ్డి పేరుమీద త్వరలో ఫంక్షన్ హాల్ నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఒక్కొక్క మిషన్ 7000 రూపాయలు విలువ చేసే 600 కుట్టు మిషన్లు మహిళలకి ఉచితంగా అందజేస్తున్నట్లు ప్రకటించారు. మరొక సారి గ్రామానికి వచ్చి గ్రామం అభివృద్ధిపై అందరితో మాట్లాడి గ్రామం అవసరాలు అన్ని తీర్చుతానని హామీ ఇచ్చారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ తాటిపాముల గ్రామానికి చెందిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాజకీయాల్లోకి రాకముందు పైలెట్ గా పనిచేసే ప్రాణాలను లెక్క చేయకుండా దేశ రక్షణ కొరకు పోరాడారని అన్నారు. నేడు రైతుల సంక్షేమం కోసం పంట కొరకు సాగు నీరు ఇచ్చే నీటిపారుదల శాఖ మంత్రిగా అలాగే పంట పండిన వడ్లు కొనే పౌర సరఫరాల శాఖ మంత్రిగా విధులు నిర్వహిస్తూ ప్రతి పేదోడి కంచంలో సన్న బియ్యం అందజేస్తున్నారని అన్నారు.భారతదేశం లోనే తెలంగాణ రాష్ట్రము అత్యధికంగా వరి పంట పండించి రికార్డు సృష్టించిందని తెలిపారు. వానాకాలం 151 లక్షల మెట్రిక్ టన్నులు, యాసంగి లో 127 లక్షల మెట్రిక్ టన్నులు పండించి రెండు సీజన్ లలో ప్రతి ఊరు ధాన్యం రాశులతో కళ కళ లాడిందని తెలిపారు. వరి పంట పడించటంలో ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రధమ స్థానం లో ఉండి ప్రతి పేదోడి కంచంలో సన్నబియ్యం పెట్టి అన్నపూర్ణగా మారిందని తెలిపారు.తాటిపాముల రైతులకోసం నేడు చెక్ డ్యామ్ పనులకు శంఖుస్థాపన చేయటం చాలా సంతోషంగా ఉందని త్వరలో ఎస్ ఎల్ బి సి పూర్తి అయితే ఉమ్మడి నల్గొండ జిల్లా సస్యాశ్యామలం అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే లు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, అగ్రికల్చర్ కమిషన్ మెంబర్ చెవిటి వెంకన్న యాదవ్, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సుధీర్ రెడ్డి,ఎస్పి కే నరసింహ, అదనపు కలెక్టర్ పి రాంబాబు, ఇరిగేషన్ ఎస్ ఈ రమేష్ బాబు,ప్రజా ప్రతినిధులు,అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ లో మంగ్లీ హంగామా

### బీఎల్ఆర్ కళ్యాణ యాత్ర పథకం ప్రకటన

*మిర్యాలగూడ,మే 4, ప్రభాతవార్త :*

మిర్యాలగూడలో మంగ్లీ మ్యూజికల్ నైట్ ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం నిర్వహించిన మంగ్లీ ఆట పాట లతో హంగామా ప్రజలను అలరించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి నియోజకవర్గ ప్రజలకు మరో కానుక ప్రకటించారు.పెళ్లైన నూతన జంటలకు దేవాలయ దర్శన ఏర్పాట్లు చేయనున్నట్లు ప్రకటన చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పి కుందూరు రఘువీర్ రెడ్డి ,ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, దేశిడి శేఖర్ రెడ్డి, వార్డు ఇంచార్జి గోదాల జానకి రామ్ రెడ్డి, మేకల శ్రీనివాస్, గొట్టిముక్కల లక్ష్మణ్, పట్టణ ఉపాధ్యక్షులు సికిందర్ భాష తదితరులు పాల్గొన్నారు.





# భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

నీట్ (యూజీ) పరీక్షల సందర్భంగా దురాజూపల్లి, ఇమాంపేట వద్ద ఉన్న తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, తెలంగాణ రెసిడెన్షియల్ మహిళా కళాశాలల నందు పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పి నరసింహ ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండేందుకు ప్రత్యేక ట్రాఫిక్ సిబ్బందిని నియమించామని చెప్పారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి నాగేశ్వరరావు సూర్యాపేట ఆర్డీవో సూర్యాపేట డివిజన్ డిఎస్పి పార్థసారథి చివ్వేంల ఎమ్మార్వో కృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణ రావు, పరీక్ష నిర్వహణ అధికారులు పాల్గొన్నారు.

# నకిరేకల్ లో ఉచిత క్రికెట్ క్యాంప్

*ప్రభాతవార్త నకిరేకల్ మే 4*

నల్గొండ జిల్లా నకిరేకల్ పట్టణంలోని మినీ స్టేడియంలో ఈ నెల ఆరవ



తారీకు,ఏడవ తారీకు,తేదీల్లో ఉచిత క్రికెట్ క్యాప్ నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ ఆమీ ను ఉద్దీన్, క్రికెట్ కోచ్ కారంపూడి సాయికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు, ఈ క్యాంప్ ఆఫీసుకు 8 ఏళ్ల నుంచి 19 సంవత్సరాల వయసు గలవారు అర్హులన్నారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ముత్యాలమ్మ గుడి చైర్మన్ గుండెపోటుతో మృతి.

*ప్రభాతవార్త నకిరేకల్*

మే 4 నకిరేకల్ మున్సిపాలిటీ కి చెందిన ముత్యాలమ్మ గుడి చైర్మన్



గంగాధర యోగానందం మృతి చెందినాడు, ఆదివారం నాలుగో వార్డు మున్సిపల్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు, వారి వెంట 16వ వార్డు కౌన్సిలర్ ఘర్ష కోటి సైదులు, కౌన్సిలర్లు నాయకులు తదితరులు ఉన్నారు

# జడ్జి గా ఎంపికైన మానస కు సన్మానం

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

ఇటీవల జూనియర్ సివిల్ జడ్జి గా ఎంపికైన బత్తుల మానస కు హుజురాబాద్ పద్మశాలి ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ నాయకులు ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా మానస ఎదుగుదలను నేటి మహిళలు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోపా సంఘ నాయకులు గంజి జయవర్ధన్, మండల వీరస్వామి, చందుపట్ల రామ్మూర్తి, బొప్పరాజు రమేష్, కడవేరుగు సత్యం తదితరులు పాల్గొన్నారు.



## గాయాలైన కూలీలకు నష్టపరిహారం అందజేయాలి



*ఆలేరు మే 4 ప్రభాతవార్త*

ఆలేరు మండలం బైరాంనగర్ వద్ద చెక్ డ్యామ్ నిర్మాణ పనుల్లో భాగంగా ఆదివారం ఇద్దరు కూలీలకు తీవ్ర గాయాలయ్యాయని కూలీలకు నష్టపరిహారం అందజేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం రఫీక్, భాగ్యలక్ష్మి శ్రీ అనే కూలీలు చెక్ డ్యామ్ నిర్మాణ పనుల్లో ఉండగా ఒక్కసారిగా అజాక్స్ మిషన్ వెనక్కి వచ్చి ఇద్దరికి తగిలింది. దీంతో ఇద్దరు కిందపడిపోయారు. అదృష్టవశాత్తు ప్రాణాలతో బయట పడినప్పటికీ ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. రఫిక్ కు కాలు విరిగింది. మొదటగా ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి, అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆదివారం పనులు చేయలేమని, విశ్రాంతి తీసుకుంటామని కూలీలు చెప్పినా గుత్తేదారు తరపున సూపర్వైజర్ వినకుండా పనులకు పూర్తి చేయాలనీ అక్కడున్నవారు చెప్పారు. ప్రమాద విషయమై ఆలేరు మండల ఐబి ఏఈ విజయకుమార్ ను చరవాణిలో వివరణ కోరగా.. తాను సెలవులో ఉన్నాని.. చెక్ డ్యామ్ వద్ద జరిగిన ప్రమాదంలో ఇద్దరు కూలీలకు గాయాలు కాగా పనులకు సంబంధించిన గుత్తేదారు మనుషులు ఆసుపత్రికి తరలించినట్లు తెలిసిందన్నారు.

## ట్రాన్స్ఫార్మర్ కుండీ ధ్వంసం. .. కాపర్ వైరు చోరీ

*రాజపేట, మే 4 ప్రభాతవార్త*



రాజపేట మండలం సోమవారం గ్రామ రెవెన్యూ పరిధిలోని రాపోలు రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులకు సంబంధించిన వ్యవసాయ భాయి వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్ కుండీని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి కాపర్ ను చోరీ చేశారు. ఆదివారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

## నవవధువు ఆత్మహ త్య

*హుజూర్ నగర్ టౌన్, మే 4, ప్రభాతవార్త:*



ఉరివేసుకొని ఒక యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన హుజూర్ నగర్ పట్టణంలో ఆదివారం చోటు చేసుకుంది. హుజూర్ నగర్ ఎస్సై జి ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన షేక్ ఖాసింబి తన కుమార్తె అయిన షేక్ మహబూబ్ బి అలియాస్ హసీనా ( 19 ) ను గత నెల 30 న చింతల పాలెం కి చెందిన షేక్ యూసుఫ్ తో బంధువులు సమక్షంలో వివాహం జరిపించిందన్నారు. పెళ్లి తర్వాత మూడు రోజులకు అత్తగారింటి నుంచి ఈనెల 3వ తేదీన షేక్ హసీనా భర్తతో కలిసి తల్లి గారి ఇంటికి వచ్చిందని అన్నారు. ఈ క్రమంలో ఆదివారం రోజున ఉదయం 9:30 గంటలకు స్నానం చేస్తానని స్నానాల గది కి వెళ్లిన ఆమె బాత్రూంలోని ఇనుప కడ్డీకి ఉరివేసుకొని మృతి చెందిందని మృతురాలి తల్లి ఖాసిం బి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఆమె మృతికి కారణం తల్లిని అడగ గా ఇంటి మీద బెంగతో ఒత్తిడిలోనై ఆత్మ హత్య చేసుకున్నట్లు తెలిపిందన్నారు

## కుక్కల దాడిలో 13 మేకలు మృతి

*సంస్థాన్‌నారాయణపురం, మే 4 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండలం బట్టోంబావి గ్రామంలో శనివారం అర్ధరాత్రి ఆ గ్రామానికి చెందిన పెంపకం దారుడు ఈదుల నర్సింహా మందపై ఊర కుక్కలు దాడి చేశాయి. ఈ సంఘటనలో మందలో ఉన్న 13 జీవాలు మృతి చెందగా పలు మేకలు తీవ్రంగా గాయపడ్డాయి. దీంతో ఆదివారం ఉదయం మంద వద్దకు వెళ్లి చూసే సరికి మందలోని జీవాలు మృతి చెంది ఉండటంతో పెంపకం దారుడు ఒక్క సారిగా ఉలిక్కి పడి బోరున విలపించాడు. ఈ విషయం చూసిన సమీపంలోని రైతులు, పెంపకం దారులు స్పందించి ప్రభుత్వం ఊర కుక్కల నుంచి పెంపకం దారులకు రక్షణ కల్పించాలని, కుక్కల దాడిలో మృతి చెందిన మేకలకు పరిహారం అందించి పెంపకం దారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## ఉద్యోగాల పేరుతో మోసం.....!



*!ప్రభాతవార్త కేతేపల్లి మే 4*

నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడుతున్న వ్యక్తులను కేతేపల్లి ఎస్సై శివతేజ తెలిపారు, ఇనుపాములకి చెందిన ఇద్దరు యువతుల దగ్గర నుంచి రోశయ్య, వెంకటరమణ , ఉద్యోగాలు ఇప్పిస్తామని 20 వేల రూపాయలు కాకజేశారు, బాధితులు పోలీసులను ఆశ్రయించడంతో వారిని అరెస్టు చేశారు, వారి వద్ద నుంచి రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు, అనంతరం విచారించి పోలీసు వారు కేసు దర్యాప్తు చేస్తున్నారు .

## అనుమతి లేకుండా పశువులను తరలిస్తున్న కంటైనర్ పట్టివేత

*కోదాడ, మే 4, ప్రభాతవార్త:*



అక్రమంగా ప్రభుత్వ అనుమతి లేకుండా పశువులను తరలిస్తున్న కంటైనర్ను రూరల్ పోలీసులు శనివారం అర్ధరాత్రి మండల పరిధిలోని రామపురం క్రాస్ రోడ్ వద్ద పట్టుకున్నట్లు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి ఆదివారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోని హనుమాన్ జంక్షన్ పశువుల సంతలో 101 పశువులను కొనుగోలు చేసి అట్టి పశువులను కంటైనర్ వాహనములో ఎక్కించుకొని, వాటిని తాళ్ళతో బంధించి, ఎలాంటి నీరు, మేత లేకుండా, పశువుల అధికారి ఉత్తర్వులు లేకుండా హైదరాబాద్ లోని పశు వధ శాలకు తీసుకొని వెళ్తుండగా పట్టుకొని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. హైదరాబాద్ ఉప్పరపల్లికి చెందిన కంటైనర్ డ్రైవరు ఏర్రవళ్ళ సునీల్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

నీట్ (యూజీ) పరీక్షల సందర్భంగా దురాజూపల్లి, ఇమాంపేట వద్ద ఉన్న తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, తెలంగాణ రెసిడెన్షియల్ మహిళా కళాశాలల నందు పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పి నరసింహ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండేందుకు ప్రత్యేక ట్రాఫిక్ సిబ్బందిని నియమించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి నాగేశ్వరరావు సూర్యాపేట ఆర్డీవో సూర్యాపేట డివిజన్ డిఎస్పి పార్థసారథి చివ్వేంల ఎమ్మార్వో కృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణ రావు, పరీక్ష నిర్వహణ అధికారులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి

*గట్టుప్పల్4,మే,ప్రభాతవార్త:*



వెల్మకన్నె గ్రామపంచాయతీ పరిధిలో శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో సిఎం రిలీఫ్ ఫండ్ నుండి వైద్య ఖర్చుల నిమిత్తం టేకుమట్ల లచ్చయ్యకు మంజూరైన రూ.56వేల విలువైన చెక్కును ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గట్టుప్పల్ మండల సేవాదళ్ అధ్యక్షుడు రావుల పర్వతాలు, గ్రామశాఖ అధ్యక్షుడు నూర్ మహ్మద్, ఉపాధ్యక్షుడు బాలం మహేష్, భీమనపల్లి పెంటయ్య, భీమనపల్లి యాదయ్య, వనం అబ్బయ్య, టేకుమట్ల శ్రీరాములు, చల్లమళ్ల నర్సింహారెడ్డి, ఆకారపు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## గంజాయి పట్టివేత

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాలెంల గ్రామ శివారులో ఇరువురు వ్యక్తుల నుండి కిలో గంజాయి ఆదివారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు డిఎస్పిపార్థసారథి ఆధ్వర్యంలో రూరల్ సీఐ రాజశేఖర్ ఎస్సై బాలు నాయక్ ఆత్మకూరు ఎస్సై శ్రీకాంత్, సిబ్బంది నిందితులనుండి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. భాషా నాయక్ తండాకు చెందిన అక్కినపల్లి సాయికిరణ్, సూర్యాపేట పట్టణానికి చెందిన కలిమిత్తు శ్రీకాంత్ లు ఒరిస్సా బోర్డర్ నుండి గంజాయిని తీసుకొచ్చినట్లు డి.ఎస్.పి పార్థసారథి తెలిపారు. పట్టుకున్న గంజా యి విలువ 10 వేల రూపాయలు ఉంటుందని పేర్కొన్నారు. గంజాయి అమ్మిన ఎక్కడికైనా తరలించిన సేవించిన కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పితెలిపారు. నిందితులనురిమాండ్‌కు పంపినట్లు పేర్కొన్నారు.

## విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి

*బీబీనగర్, మే 4 ప్రభాతవార్త :*

విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన రైతు కొక్కలకొండ బీరప్పకు చెందిన పాడి గేదెను గ్రామ పరిధిలోని వ్యవసాయ క్షేత్రం వద్ద మేతకు వదిలాడు. శనివారం సాయంత్రం వీచిన భారీ ఈదురు గాలులకు విద్యుత్ స్తంభం విరిగి పడిపోవడంతో మేత మేస్తూ అటుగా వెళ్లిన పాడి గేదె విద్యుత్ తీగలను తాకి విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతి చెందింది. దీని విలువ సుమారు రూ.1.80 లక్షలు ఉంటుందని ప్రభుత్వం తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బీరప్ప కోరాడు.

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, HYDERABAD (SOUTH) AT ERRAGADDA**
**ABR.CF.No: 377 OF 2024**

BETWEEN:
**M/S MARGADARSI CHIT FUND PRIVATE LIMITED,** SANTHOSH NAGAR BRANCH, represented by its Foreman/Branch Manager .
**...Disputant**

and

**Mr. V. Linga Swamy & Others**
**...OPPONENTS**

**2. Mr. Rondi Narsimha** S/o R. Lingaiah, DOB: 01/01/1966, Occ: Property Holder, R/o. H.No: 3-42/5, Plot No.51 & 52, Sy.No.125, Sundaraiah Colony, Lakkaram (V), Choutuppal(M), Yadadri-Bhongir Dist-508242.Mob.No.9848491606.

Please take notice that the above dispute is filed against you for recovery of **Rs.1, 76,380/-** (Rupees One Lakh Seventy Six Thousand Three Hundred Eighty only) same is posted to **13/05/2025** to your appearance before the Office of Deputy Registrar of Chits Arbitrator, HYDERABAD (SOUTH) at 03:00 pm. If you fail to attend the Office of Deputy Registrar of Chits / Arbitrator on that day the matter will be heard and decided exparte.

// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR//

**Sd/- FOREMAN/SR. BRANCH MANAGER FOR DISPUTANT COMPANY**

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, HYDERABAD (SOUTH) AT ERRAGADDA**
**ABR.CF.No: 364 OF 2024**

BETWEEN:
**M/S MARGADARSI CHIT FUND PRIVATE LIMITED,** SANTHOSH NAGAR BRANCH, represented by its Foreman/Branch Manager .
**...Disputant**

and

**Mr. R. Shiva Kumari & Others**
**...OPPONENTS**

**4. Mr.Thirumadasu Mahesh** S/o T. Rama Lingam, DOB: 06/08/1983, OCC: Maintenance, M/s. Jagannath Enterprises, Beside Bawarchi Hotel, Opp: HDFC Bank, Choutuppal, Yadadri Bhongir Dist-508116., R/o. H.No: 5-281/3, Bangarigadda Road, Choutuppal , Yadadri-Bhongir Dist -508116.Mob.No.9618861185.

Please take notice that the above dispute is filed against you for recovery of **Rs.2,74,300/-** (Rupees Two Lakhs Seventy Four Thousand Three Hundred only) same is posted to **13/05/2025** to your appearance before the Office of Deputy Registrar of Chits Arbitrator, HYDERABAD (SOUTH) at 03:00 pm. If you fail to attend the Office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the matter will be heard and decided exparte.

// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR//

**Sd/- FOREMAN/SR. BRANCH MANAGER FOR DISPUTANT COMPANY**

# నాణ్యత కలిగిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురండి

*కోదాడ, మే 4, ప్రభాతవార్త*

:రైతులు కొనుగోలు కేంద్రాలకి ధాన్యం తరలించ్చేటప్పుడు నాణ్యత ప్రమాణాలు పాటించాలని పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి ఎస్ చౌహాన్ అన్నారు. ఆదివారం కోదాడ పిఎసిఎస్ ఆధ్వర్యంలో బాలాజీనగర్ లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించే చిలుకూరు కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం లో తాలు, గడ్డి లేకుండా తేమ శాతం 17 ఉండేలా నాణ్యమైన వడ్లు తీసుకొస్తే వెంటనే కాంటా వేసి మిల్లులకి తరలించటం జరుగుతుందని తెలిపారు. బాలాజీనగర్ పిఎసిఎస్ కొనుగోలు కేంద్రం లోని గోపతి



శ్రీనివాస్ ధాన్యం తేమ శాతం పరిశీలించగా వడ్ల నాణ్యత బాగుందని అభినందించి శాల్వా తో సన్మానించి రైతులందరు ఇలాగే నాణ్యమైన ధాన్యం తీసుకొస్తే పేదవారికి సన్నబియ్యం ఉచితంగా ఇచ్చి వారి ఆకలి తీర్చవచ్చు అన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రాగానే వారికి సీరియల్ నెంబర్ ఇవ్వాలని ఆ సీరియల్ ప్రకారమే కాంటా వేసి మిల్లులకి తరలించాలని తెలిపారు. గన్ని సంచులు, లారీల సమస్య, హమాలీ ల కొరత ఉన్నదా అని నిర్వాహకులని అడగగా లారీలు, హమాలీలు, గన్ని సంచుల సమస్య లేదని తెలిపారు. తదుపరి రికార్డులను పరిశీలించి బాలాజీ నగర్ పి ఎ సి ఎస్ నుండి 5000 క్వింటాలు, చిలుకూరు ఐకేపీ కొనుగోలు కేంద్రం నుండి 6052 క్వింటాలు మిల్లులకి తరలించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ పి రాంబాబు, ఆర్డీఓ సూర్యనారాయణ డి ఆర్ డి ఎ పిడి వివి అప్పారావు, తహసీల్దార్ వాజీద్ అలీ, డి సి ఓ పద్మ, ఎపిడి సురేష్, పి ఎ సి ఎస్ చైర్మన్ ఒరుగంటి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ నరేష్, డైరెక్టర్ ప్రభాకర్, సి ఈ ఓ మంద వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ గిరిబాబు, డి టి సి ఎస్ రాంరెడ్డి, ఎ ఈ ఓ అనూష, సెంటర్ ఇంచార్జి స్వరూప, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దళితవాడలో మెరిసిన సర్వస్వతి పుత్రులు

**ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించిన అంబేద్కర్ యువసేన**

*అనంతగిరి మే 04 ప్రభాత వార్త :*

మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో ఇంటర్ పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను గ్రామానికి చెందిన అంబేద్కర్ యువసేన సభ్యులు ఘనంగా సన్మానించారు. ఇంటర్ ఫలితాల్లో 974 మార్కులు సాధించిన రేపాల సంజన తోపాటు పదవ తరగతి పరీక్షల్లో పాఠశాలలోనే ఉత్తమ ప్రతిభ కనబరిచిన గ్రామానికి చెందిన దాసరి చరణ్, మీసాల వశీకర్, వంగూరి అనిల్, గుడిపాటి భూమిలకు సార్ వాళ్ళతో సన్మానించి మెమోంటో ను అందజేశారు. అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు



దేవపంగు రవి మాట్లాడుతూ ప్రతిభ ఎవరి సొత్తు కాదు సాధన చేస్తే విజయాలు ఒడిలో వాలిపోతాయనీ, అందుకు నిదర్శనం రేపాల సంజన తో పాటు ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి ఉత్తమ ఫలితాలు సాధించిన గ్రామ విద్యార్థులే ఉన్నారు. కనీస సౌకర్యాలు లేని కుటుంబంలో పుట్టి, కూలి పనులు చేస్తూ తమను చదివిస్తున్న తల్లిదండ్రుల రెక్కల కష్టానికి తగిన ఫలంగా మార్కులు సాధించడం అభినందనీయం అన్నారు. రేపాల సంజన ఇంటర్ లో 1000/974 మార్కులు సాధించిందనీ, తండ్రి వెంకటేశ్వర్లు, తల్లి కూలి పనికి వెళితేనే కుటుంబం గడిచేది తల్లిదండ్రుల కష్టాన్ని అర్థం చేసుకున్న సంధ్యన కష్టపడి చదివి అత్యధిక మార్కుల సాధించడం గర్వకారణం అని అన్నారు. సంజనను పూర్తిగా తీసుకొని దళిత బిడ్డలంతా చదువుపై శ్రద్ధ చూపి ఉన్నత స్థాయిలోకి ఎదగాలని ఆకాంక్షి ం చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దాసరి వంశీ, కోశాధికారి దొడ్డేల నరేష్, నవీన్, వెంకట్రావు, శ్రీహరి, రాకేష్, ముకేష్ పాల్గొన్నారు

# వడ్డెర ఓబన్న చిరస్మరణీయుడు: మంత్రి ఉత్తమ్ కుమార్

*కోదాడ మే 4, ప్రభాతవార్త :*

సామాజిక న్యాయానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, కుల గణనలో తెలంగాణా రాష్ట్రం యావత్ భారతదేశానికే రోల్ మోడల్ గా నిలిచిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత లోకసభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఒత్తిడి మేరకే కేంద్రం దిగివచ్చి కుల గణన చేపట్టబోతుందని ఆయన తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పారదర్శకంగా కుల గణన నిర్వహించామన్నారు. అటువంటి కుల గణన కోసం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘానికి తాను చైర్మన్ గా ఉండడం తనకెంతో గర్వకారణమన్నారు. ఆదివారం కోదాడ నియోజకవర్గ కేంద్రంలో స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డెర ఓ బన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కల ఆధ్వర్యంలో రాష్ట్ర శాసనసభ బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీర్మానం చేసి, గవర్నర్ తో ఆమోదం పొంది రాష్ట్రపతికి పంపిన్చామన్నారు. దివంగత వడ్డెర ఓబన్న చిరస్మరణీయుడు అని, స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర చరిత్రలో అజరామరంగ నిలిచి పోతుందని కొనియాడారు. వడ్డెరల హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సమజాభివృద్ధిలో వారి కృషి వేల కట్టలేనిదని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ జరిపెటి రాములు,



ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసు రత్నం, వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు వేముల వెంకటేశం, టిపిసిసి డెలిగేట్ లు చింతకుంట్ల లక్షీ ్మనారాయణ రెడ్డి, దొంగరి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, వెంపటి వెంకటేశ్వరరావు, కౌన్సిలర్ వంటి పులి రమా శ్రీనివాస్, నాయకులు ఒంటి పులి గోపయ్య, వంటి పులి వెంకటేష్, గరినే శ్రీధర్, బాల్ రెడ్డి, సుందరి వెంకటేశ్వర్లు, డేగ కొండయ్య, కౌన్సిలర్లు గంధం యాదగిరి, షఫీ, కర్రీ సుబ్బారావు, వడ్డెర సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల చిత్తశుద్ధితో పని చేయాలి: మంత్రి ఉత్తమ్

*కోదాడ మే 4, ప్రభాతవార్త :*

విధుల పట్ల జాగ్రత్తగా వ్యవహరిస్తూ, చిత్తశుద్ధితో పనిచేయాలని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిఅన్నారు. ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయం లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ తో కలిసి ఆరుగురు అభ్యర్థులకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగం పొందిన వారికి నియామక పత్రాలు అందజేసిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రభుత్వ విధులు నిర్వహిస్తూ చనిపోయిన కుటుంబాల వారికి రెవెన్యూ శాఖ నందు ఐదుగురు అభ్యర్థులకు వైద్య ఆరోగ్య శాఖ నందు ఒక అభ్యర్థికి కారుణ్య నియామక పత్రాలు



అందజేశారు. అలాగే వైద్య ఆరోగ్యశాఖ నందు కాంట్రాక్టు పద్ధతిన మెరిట్ ఆధారంగా వివిధ పోస్టులలో 22 మంది అభ్యర్థులకు మంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. మంత్రి మాట్లాడుతూ విధుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని చిత్తశుద్ధితో పని చేయాలని మంత్రి పేర్కొన్నారు ఉద్యోగంలో నిజాయితీగా పనిచేయాలని ఉద్యోగము పొందిన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ కోటాచలం వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




## కార్మిక వ్యతిరేక విధానాలపై పోరు సాగించాలి

*నడిగూడెం, మే 4, ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వము అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరు సాగించాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. నల్ల చట్టాలు రద్దు చేసేంతవరకు ఉద్యమించాలన్నారు. కేంద్ర ప్రభుత్వము అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు తీవ్రంగా నష్టప రుస్తున్నాయన్నారు. ఈనెల 20న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ ము దిగివచ్చి కార్మిక చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలని నల్ల చట్టాలను రద్దు చేసేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. ఏళ్ల తరబడి కార్మికులు ఆందోళన చేస్తున్నప్పటికీ ఫలితం లేకుండా పోతుందన్నారు.

## అంగన్ వాడి కేంద్రాల్లో చేర్పించేందుకు సర్వే

*నడిగూడెం, మే 4, ప్రభాతవార్త:*

మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించేందుకు జూన్లో ఇంటింటి సర్వే చేపట్టాలని ఉన్నత అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇంటింటికి వెళ్లి సర్వే చేసి పిల్లలను గుర్తించి కేంద్రాల్లో చేర్పించాలి. బడి మానేసిన పిల్లలను గుర్తించి పునప్రవేశాలు కల్పించాల్సి ఉంటుంది. సూర్యాపేట జిల్లాలో 1209 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి. ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలకు వేసవి సెలవులు ప్రకటించింది. ఈనెల 31 వరకు పిల్లలకు సెలవులు ఇచ్చారు. టీచర్లకు ఈనెల 15 వరకు ఆయాలకు ఈనెల 16 నుంచి 31 వరకు సెలవులు ఇచ్చారు. ఇళ్లకు వెళ్లి పౌష్టికాహారాన్ని పిల్లలకు అందజేయాల్సి ఉంటుంది.

## ప్రభుత్వ నిర్ణయం చారిత్రాత్మకం

*నడిగూడెం, మే 4, ప్రభాతవార్త:*

జనగణన తో పాటు కుల గణన చేపడుతామని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని రాష్ట్ర బిజెపి నాయకులు వంగవీటి శ్రీనివాసరావు అన్నారు. బలహీన వర్గాల ప్రజలకు మేలు జరుగుతుం దన్నారు. ఇప్పటికే దేశంలో మూడు రాష్ట్రాల్లో కుల గణన పూర్తి అయిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వము చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని దేశవ్యా ప్తంగా అమలు చేయడము అందరికీ ఆమోదయోగ్యమన్నారు. ప్రభుత్వంపై కోట్ల రూపాయల భారం పడుతున్నప్పటికీ కుల, జనగణన చేపట్టటం గొప్ప విషయం అన్నారు. కేంద్ర ప్రభుత్వము ప్రజా సంక్షేమం దృశ్య ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపుకు పార్టీ శ్రేణులంతా కృషి చేయాలన్నారు.

## పాఠశాలలకు చేరిన నోటు పుస్తకాలు

*నడిగూడెం, మే 4, ప్రభాతవార్త:*

202526 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పంపిణీ చేసే నోటు పుస్తకాలు ఆయా పాఠశాలలకు విద్యాశాఖ అధికారులు చేర్చారు. పాఠ్య పుస్తకాలు కూడా త్వరలోనే పాఠశాలలకు చేర్చి వేసవి సెలవులు అనంతరము పాఠశాలల పున ప్రారంభం రోజున విద్యార్థులకు పంపిణీ చేయనున్నారు. ఆర్టీసీ కార్గో వాహనాల్లో నోటు పుస్తకాలు పాఠశాల లకు చేరాయి. మొదట విడతగా జిల్లా కేంద్రానికి ఇప్పటికే కొన్ని పాఠ్య పుస్తకాలు వచ్చాయి. మరో రెండు మూడు విడతలుగా పాఠ్యపుస్తకాలు జిల్లా కేంద్రానికి చేరుతాయి. ఆ తర్వాత మండల వనరుల కేంద్రా లకు పాఠ్యపుస్త కాలను పంపి పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేయనున్నారు.

## సిపిఎం సీనియర్ నాయకురాలు మృతి

*మునగాల మే 4 ప్రభాతవార్త*

జగన్నాధపురం గ్రామానికి చెందిన స్తిపిఎం సీనియర్ నాయకురాలు మర్దనాల. భద్రమ్మ (105) వ సంవత్సరాలు అనారోగ్యంతో ఆదివారం మరణించారు. ఆమె భౌతికాయంపై ఎర్రజెండా కప్పి పుష్పగుచ్చాలు వేసినివాళులర్పించినారు. పార్టీ సీనియర్ నాయకులు మేదరమట్ల వెంకటేశ్వరరావు దేవరం వెంకటరెడ్డి మాట్లాడుతూ భద్రమ్మ నాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్నారు అని తెలిపారు. మల్లు స్వరాజ్యం తో పాటు కేశబోయిన. ముత్తయ్య తోపాటు పని చేసినారు అన్నారు. ఆనాటి నుంచి ఈనాటి తుది శ్వాస వరకు ఎర్రజెండా సిపిఎం పార్టీ అంటూ పట్టుకుని ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదా మండల కమిటీ సభ్యులు వీరబోయిన వెంకన్న. గ్రామ కమిటీ కార్యదర్శి వెంపటి వీరబ్రహ్మం శాఖ కార్యదర్శులు భూతం వెంకన్న. దైద సైదులు. షేక్ ఖాజాబీ. సీమ శ్రీనివాసు. డివైఎఫ్ఐ నాయకులుషేక్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు .

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

బీబీనగర్, మే 4 ప్రభాతవార్త:

ప్రభుత్వ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ అన్నారు. మండలం లోని మక్త అనంతారం గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ బుట్కూరి సత్తయ్య ఆధ్వర్యంలో 50 మంది రజక సంఘం సభ్యులు ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్యామ్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందని అన్నారు. గ్రామాన్ని కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా మార్చేందుకు కొత్త పాత భేదాలు లేకుండా అందరూ సమిష్టిగా ముందుకు సాగాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తీసుకెళ్లి రాబోయే స్థానిక



ఎన్నికల్లో గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల సేవలను యువత ఆదర్శంగా తీసుకోవాలి

## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

:చింతల భువనగిరి రూరల్ మే 4 ప్రభాతవార్త:



మహనీయుల సేవలను, త్యాగాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. భువనగిరి మండలం అనంతారం గ్రామంలో ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బి.ఆర్ అంబేద్కర్, భారత మాజీ ఉప ప్రధాని దాబాబూ జగ్జీవన్ రామ్ ల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిలు హాజరై మహనీయుల విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశ రాజ్యాంగ నిర్మాత ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగానే కాక అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధులని, అన్ని మతాలు, కులాల తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా వారి హక్కులకు భంగం కలగకుండా రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడని అన్నారు. బాబు జగ్జీవన్ రాం స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త. బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చిన అతను బాబూజీగా ప్రసిద్ధుడు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడని. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యాడని, గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించిన మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, పార్టీలకతీతంగా కార్యకర్తలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# దాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

రామన్నపేట, మే 4 ప్రభాతవార్త:



మండలంలో దాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలకను వేగవంతం చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు వెంటనే జమ చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య ప్రభుత్వ యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. నీర్నెంల గ్రామంలో ఆదివారం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో దాన్యం పోసి నెలలు గడుస్తున్నా కొనుగోలు వేగవంతం కాకపోవటంతో వాతావరణంలో మార్పులు, వర్షాల మూలంగా రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. పట్టాలు కిరాయికి తేవడంతో ఆర్థిక భారం అవుతుందని, లారీల కొరత ఉండటంతో అన్లోడింగ్ ఆలస్యమవుతుందని, లారీలు, గన్నీ బ్యాగుల కొరతను నివారించాలన్నారు. ఎ గ్రేడ్ దాన్యాన్ని కూడా బి గ్రేడ్ దాన్యంగా కొనుగోలు చేయడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారని, దాన్యం కొనుగోలు చేసిన 48గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే నీరు లేక పంటలు ఎండిపోవడమే కాకుండా వడగండ్ల వానతో మరింత నష్టపోయి ఉన్న రైతులు ధాన్యాన్ని మార్కెట్లో పోసినా కాలయాపన చేయడంతో ఆందోళన చెందుతున్నారని వెంటనే అధికార ప్రభుత్వ యంత్రాంగం చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండల కార్యదర్శి బోయిని ఆనంద్, జిల్లా కమిటీ సభ్యులు బల్గురి అంజయ్య, మాజీ వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, బండ జగన్మోహన్ రెడ్డి, నాగటి అంజయ్య, బోయిని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.


# మాటూరు లక్ష్మమ్మ అంత్యక్రియల్లో పాల్గొన్న పైళ్ల శేఖర్ రెడ్డి

భువనగిరి రూరల్ మే 5 ప్రభాతవార్త:

భువనగిరి మండలం చందుపట్ల గ్రామ బిఆర్ఎస్ యూత్ నాయకులు మాటూరు శివ తల్లి మాటూరు లక్ష్మమ్మ శనివారం గుండెపోటుతో మరణించగా విషయం తెలుసుకున్న భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి శుక్రవారం అంత్యక్రియలకు హాజరై ఆమె పార్థివ దేహంపై పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జనగాం పాండు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్ష !!కార్యదర్శి ఏవి కిరణ్ కుమార్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు యషల్ గౌడ్, మాజీ ఎంపిటిసి బొక్క కొండల్ రెడ్డి, నాయకులు జములు రమేష్, బండ నరేష్, మూలే నాగేంద్రబాబు, సిల్వర్ మధు, నితీష్, సూరజ్, సైదులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



భువనగిరి వార్త



# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

భువనగిరి రూరల్ మే 04 ప్రభాతవార్త



:కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, శ్రామిక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఈనెల 20న నిర్వహిస్తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండులు పిలుపునిచ్చారు. ఆదివారం సుందరయ్య భవన్లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు ల సంయుక్త సమావేశంలో వారు మాట్లాడుతూ వరుసగా మూడుసార్లు అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మికులను కట్టు బానిసలుగా మార్చేందుకు తీవ్రమైన ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. పని గంటల పెంపుతో పాటు ఇప్పటివరకు చట్ట ప్రకారం పొందుతున్న సౌకర్యాల నుండి కార్మికులను దూరం చేసే కుట్ర జరుగుతుందని అన్నారు. నూతన చట్టాలు అమలు జరిగితే రైతులు తమ భూముల్ని వదిలిపెట్టి ఆ భూముల్లోనే కూలీలుగా మారి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేయాల్సి ఉంటుందని అన్నారు. విద్యుత్ సవరణలు తీసుకొచ్చి సామాన్య, మధ్యతరగతి ప్రజల పైన భారాలు వేసేందుకు విద్యుత్తు సంస్థను ప్రైవేటు సంస్థలకు అప్పచెప్పేందుకు కుట్ర చేస్తుందని తెలిపారు. పౌర సమాజానికి సంబంధించి కొత్త క్రిమినల్ చట్టాలను తీసుకొచ్చి పోలీస్ వ్యవస్థకు మరిన్ని అధికారాలు కట్టబెట్టి ప్రజా ఉద్యమాలను అణచివేసేందుకు చట్ట సవరణలు చేశారని గుర్తు చేశారు. సామాన్యులు, పేదలపై భారాలు మోపుతూ ధనవంతులకు, కార్పొరేట్ శక్తులకు అనేక రాయితీలిస్తుందని అన్నారు. ఉద్యమాలు చేస్తున్నటువంటి ప్రజాసంఘాలపైన, ప్రశ్నించే మేధావుల పైన ఉక్కుపాదం మోపుతుందని అన్నారు. ప్రజలను, కార్మికులను మతం పేరుతో విద్వేషాలను రెచ్చగొడుతూ విభజన రాజకీయాలు చేస్తుందన్నారు. మెజారిటీ ప్రజల పైన భారాలు వేస్తూ, మైనారిటీలుగా ఉన్న కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న బిజెపి ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఈ నెల 20న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కార్మికులు, వృత్తిదారులు సమస్త ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన

చౌటుప్పల్, మే 4 ప్రభాతవార్త

రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సింగిల్విండో చైర్మన్ చింతల దామోదర్రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన సింగిల్విండో ఆధ్వర్యంలో చౌటుప్పల్ ఎఎంసి, డి.నాగారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన కేంద్రాలను ఆయన సందర్శించి కాంటాలు చేస్తున్న తీరును పరిశీలించారు. వేగవంతంగా కాంటాలు చేయాలని, కాంటాలు అయిన ధాన్యంను వెనువెంటనే మిల్లర్లకు తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఈఓ వై.రమేష్, కేంద్రాల ఇంచార్జీలు బి.అనిల్, ఎం.మహేష్, రైతులు తదితరులున్నారు.

# ప్రపంచంలోనే అత్యధిక ఫ్లోరైడ్ ఉన్న ప్రాంతం మునుగోడు నియోజకవర్గం






### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

*మునుగోడు మే 04 ప్రభాత వార్త*

ప్రపంచంలోనే అత్యధిక ఫ్లోరైడ్ ఉన్న ప్రాంతం మునుగోడు నియోజకవర్గమైనని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మిర్యాలగూడ పట్టణం ఎస్పీ కన్వెన్షన్ హాల్లో ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో నియోజకవర్గాల వారిగా సాగు నీటి ప్రాజెక్టుల పనుల పురోగతిపై జరిగిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఉమ్మడి నల్గొండ జిల్లా లో నీటి పారుదల ప్రాజెక్టులు నిరక్ష్యాన్లికి గురైందని అన్నారు. మునుగోడు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కు అత్యధిక నిధులు కేటాయించాలని కోరారు. పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా డిండి ఎత్తిపోతల పథకంలో మునుగోడు, దేవరకొండ నియోజకవర్గం లోని మూడున్నర లక్షల ఆయకట్టుకు నీరు ఇచ్చే ప్రాజెక్టులకు గత ప్రభుత్వాలు ఎక్కడి నుండి నీటి తీసుకురావాలనేది నిర్ణయించలేదనీ అన్నారు.కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏదుల రిజర్వాయర్ నుండి డైరెక్ట్‌గా నీటిని తీసుకునే విధంగా నిధులు మంజూరు చేసి టెండర్లను పిలిచి పనులను మొదలుపెట్టినందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలోని నారాయణపూర్, చౌటుప్పల్ మండలాలకు నీటి లభ్యత వనరులు లేవు అని అన్నారు.నారాయణపూర్, చౌటుప్పల్ మండలాలకు శివన్నగూడెం రిజర్వాయర్ నుండి ఎత్తిపోతల పథకం ద్వారా నీరివ్వాలని కోరారు. బ్రాహ్మణ వెళ్ళేంల ప్రాజెక్టు ద్వాం మండలంలోని క్రిస్టాపురం వరకు లెఫ్ట్ మెయిన్ కెనాల్ ని విస్తరించి అన్ని చెరువులను నింపే విధంగా నీటిని అందిం చాలని కోరారు. నియోజకవర్గ వ్యాప్తంగా 501 ట్యాంకులు ఉన్నాయని, ఆ గొలుసుగట్టు చెరువులకు ఫీడర్ చానల్స్ సరిగా లేవు, చెరువుల్లో పూడిక నిండిపోయిందని అన్నారు.111 రోడ్లు కేటాయించి మునుగోడు నియోజకవర్గంలో ఉన్న చెరువులను పునరుద్ధరించాలని తెలిపారు.ప్రపంచంలోనే అత్యంత ఎక్కువగా ఫ్లోరైడ్ ఉన్న ప్రాంతం మునుగోడు నియోజకవర్గమేనని అన్నారు.ఈ ప్రాంతం పై ప్రత్యేక శ్రద్ధ చూపించి ఎక్కువ నిధులు కేటాయించి నియోజకవర్గానికి న్యాయం చేయాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నలమాద ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టులతో శాంతి చర్చలు ప్రారంభించాలి.

### .మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న

*మ్మునుగోడు మే 04 ప్రభాత వార్త*



శాంతి చర్చల ద్వారానే సమస్యలకు పరిష్కారం సాధ్యమవుతుందనీ, మావోయిస్టులపై కాల్పులను తక్షణమే ఆపాలని మునుగోడు గ్రామ మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఆదివారం ఒక ప్రకటన ద్వారా ఆయన మాట్లాడుతూ "ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని కానీ కేంద్ర ప్రభుత్వం బూటకపు ఎన్‌కౌంటర్లతో మావోయిస్టులపై కాల్పులు చేయడమే లక్ష్యంగా చేసుకోవడం సిగ్గుచేటు" అని అన్నారు. మావోయిస్టులు తమ సిద్ధాంతాల మేరకు అణచివేతకు వ్యతిరేకంగా పోరాడుతున్నారని అన్నారు.ప్రజలను దోపిడి వ్యవస్థలు దోచుకుతింటుంటే కాపాడవలసిన వారే కార్పొరేట్ దారులకు కొమ్ముకస్తున్నారని అలాంటి వారిని నిలదీసే మావోయిస్టులను కాల్చి చంపడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ప్రభుత్వాలు ప్రజల పట్ల నిరక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా, ప్రజల హక్కుల కోసం పోరాడే వారిని శత్రువులుగా చూచడం సరికాదన్నారు.వెంటనే కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులను శాంతి చర్చలకు పిలవాలని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 4*

నకిరేకల్ నియోజకవర్గ శాసన సభ్యులు వేముల వీరేశం పుష్ప దంపతుల నూతన గృహప్రవేశం సందర్భంగా నార్కట్‌పల్లి గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు చెర్వుగట్టు దేవస్థాన మాజి డైరెక్టర్ రాధారపు భిక్షపతి, మాజి ఎంపిటిసి రాధారపు విజయలక్ష్మి దంపతులు ఆదివారం ఆయన నివాసానికి వెళ్ళి వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.వారి వెంట ఆర్యవైశ్య నాయకులు ఇడుకుళ్ళ భిక్షమయ్య, చల్లా వాసుదేవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఇడుకుళ్ళ సంపత్ ,బొల్ల వెంకట నారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి ఎనలేని కృషికి ఘన సన్మానం

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 4*



కరసేవక్‌గా తన రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టి భారతీయ జనతా పార్టీ క్షేత్రస్థాయి నుండి బలోపేతానికి ఇప్పటివరకూ ఇంకా కృషి చేస్తున్న భారతీయ జనతాపార్టీ సీనియర్ నాయకులు పాల్వాయి భాస్కర్‌రావు నేటి యువ నాయకులకు స్ఫూర్తిదాయకమని ఆయన అనుభవాలతో నేటి నాయకులకు చక్కని మార్గదర్శనం చేయాలని అన్నారు మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు, జిల్లా పార్టీ అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి. నల్లగొండ పట్టణ కేంద్రంలో శనివారం జరిగిన అటల్ బిహారి వాజ్ పెయి జయంతి వేడుకల్లో భాగంగా భాస్కర్‌రావును ఘనంగా సన్మానించి అభినందించారు.రామ్ కర సేవకులుగా, బిజెపిలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా బిజెపి తొలి రోజులలో పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన ఆయనను సత్కరించడం పట్ల ఆయన అభిమానులు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రత్యేక అభినందనలు తెలిపిన సద్గురు చైర్మన్



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 4*

తమ నూతన గృహప్రవేశం శుభమహోత్సవం సందర్భంగా నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం దంపతులకు అభినందనలు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.రాజకీయ నాయకులే కాదు ప్రముఖ వ్యాపారవేత్తలు నియోజకవర్గ ప్రముఖులు ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలుపుతున్నారు.నార్కట్‌పల్లి పట్టణంలోని సద్గురు గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ పసునూరి ప్రహ్లాద్ ఆదివారం వేముల వీరేశం దంపతులను కలుసుకుని శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.వారి వెంట నకిరేకల్ మాజి కౌన్సిలర్ వీరెల్లి సీతారాములు,హైద్రాబాదు రియల్ ఎస్టేట్ వ్యాపారి శ్రీశైలం,నార్కట్‌పల్లి అమ్మలకోవెల ఆలయ చైర్మన్ దేవరశెట్టి నారాయణ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులకు తన వంతు చేయూత



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 4*

వేసవి కాలంలో ఆడుకునే చిన్నపిల్లలకు తన వంతు చేయూతగా ఆట సామాగ్రిని అందించి అందరికీ ఆదర్శంగా నిలిచారు ఆ ఉపాధ్యాయులు.సెలవుల్లో చిన్నపిల్లలు సరదాగా ఆడుకోవడానికి ఉపాధ్యాయులు చిరుమర్తి శంకర్ తన సొంత నిధులతో కొంతమందికి క్రీడా వస్తువులు ఇప్పించారు.ఆయన దాతృత్వానికి ఆ చిన్నారుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి.ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు లబ్దిదారులకు అందజేత



*మునుగోడు మే 4 ప్రభాత వా ర్త*

మండల పరిధిలోని చీకటిమామిడి గ్రామానికి చెందిన ఏరుకొండ కావ్యకు రూ. 25,500, మేకల మల్లమ్మకు రూ. 44,000 ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చెక్కులు మంజూరయ్యాయి.ఈ మేరకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు అధ్యక్షతన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, ఈ నిధి మంజూరుకు కృషి చేసిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పాలకూరి యాదయ్య, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ తాటికొండ సైదులు, యువజన కాంగ్రెస్ నాయకులు పగిళ్ల నగేష్, ఏరుకొండ నాగరాజు, ఏరుకొండ యాదయ్య, జీడిమడ్ల యాదయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వీరేశంను సన్మానించిన నాయకులు



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 4*

నకేరకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నూతన గృహప్రవేశం సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు చెరువుగట్టు మాజీ సర్పంచ్ నేతకాని కృష్ణయ్య,గ్రామశాఖ అధ్యక్షుడు వారాల రమేష్,పిఎసిఎస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి,గౌరీదేవి శంకర్,చీర లింగయ్య,గౌరీదేవి రాజు,కూకుట్ల శ్రీకాంత్, వంటెపాక శేఖర్,కట్ట సాయి తదితరులు.

# వికలాంగులకు ఐదు శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి

## గోలి ప్రభాకర్.



ప్రభాతవార్త నకిరేకల్ మే 4

పంచాయతీ నుండి పార్లమెంటు వరకు వికలాంగులకు ఐదు శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని బిజెపి రాష్ట్ర నాయకులు తెలంగాణ వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గోలి ప్రభాకర్ అన్నారు, బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతూ ముఖ్యమంత్రి కి దరఖాస్తులు పెట్టించే కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటు చేసి వికలాంగుల సమావేశంలో గోలి ప్రభాకర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా వికలాంగులు 8 శాతం ఉన్నారు అన్నారు, ఓటు వేయడానికి మాత్రమే వికలాంగులను,వాడుకుంటున్నారని పాలకులుగా వికలాంగులకు అవకాశం కల్పించటం లేదు అన్నారు, అదే విదంగా రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలు కొరకు ప్రతి ఒక్క వికలాంగుల చేత దరఖాస్తులు పెట్టించే కార్యక్రమం చేపట్టామని తెలిపారు వికలాంగులు అన్ని రంగాల్లో వెనకబడి ఉన్నారని తెలిపారు ఎస్సీ ఎస్టీ మహిళా,రిజర్వేషన్లు,అమలు చేస్తున్న ప్రభుత్వాలు వికలాంగులను పట్టించుకోవడం లేదు అని విమర్శించారు,రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకై దశల వారీగా రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేయడానికి ,సిద్ధం అయ్యామని తెలిపారు ,ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు వికలాంగులకు 6000 రూ / పింఛన్ ఇవ్వాలని ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తూ నిర్ణయం తీసుకోవాలి అని డిమాండ్ చేసారు ,ఈ కార్యక్రమంలో ఎన్జీవో సభ్యులు కృష్ణమా చారి, నరేందర్, వికలాంగుల నాయకులు వంటెపాక వెంకన్న, పుట్ట నాగమణి, గండమళ్ళ మాధవి, తదితరులు పాల్గొన్నారు .

# విద్యార్థుల ప్రేమ, ఆప్యాయతలు కల్మషం లేనివి: జిల్లా అదనపు కలెక్టర్







కట్టంగూర్, మే 4, ప్రభాతవార్త

హై స్కూలు లోపు విద్యార్థినీ విద్యార్థుల ప్రేమ, ఆప్యాయతలు కల్మషం లేనివని జిల్లా అదనపు కలెక్టర్ రాజ్కుమార్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని ఈదులూరు హైస్కూల్లో జరిగిన 1985 86 టెన్త్ క్లాస్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాజకుమార్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సింది విద్యార్థులు ఉపాధ్యాయులేనని, కావున ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నైపుణ్యం గల ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉంటారన్నారు. 198586 పూర్వ విద్యార్థులు ఆత్మీయంగా ఇక్కడ కలవడం ఆనాటి విషయాలను మరణం చేసుకోవడం ఎంతో గొప్ప విషయమన్నారు. ముఖ్యంగా ఆ రోజుల్లో ఎలాంటి వసతులు లేకపోయినా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి అధికారులుగా ఇతర రంగాలలో స్థిరపైనటువంటి విషయాన్ని ఆయన గుర్తు చేసినారు. అదేవిధంగా విశిష్ట అతిధులుగా పాఠశాల ఉపాధ్యాయులు మహమూద్ అలీ, కవి గాయకులు అంబటి వెంకన్న హాజరైనారు. గాలి యాదగిరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కొండూరు సత్యనారాయణ, గద్దపాటి దానయ్యలు ప్రత్యేక అతిధులుగా పాల్గొని ప్రసంగించినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మహమ్మద్ అలీ, ప్రజాకవి గాయకులు అంబటి వెంకన్న, కొండూరు సత్యనారాయణ, పందనపల్లి గ్రామ మాజీ సర్పంచి గద్దపాటి దానయ్య,గోదల వెంకటరెడ్డి, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి,అబ్దుల్ కరీం, అనుముల వెంకటయ్య, చుక్కల సత్యనారాయణ, గోలి చంద్రశేఖర్ రెడ్డి, చలికొండ్ల శంకరాచారి, మేకల పద్మ, తోట కలమ్మ, గంజి జ్ఞానేశ్వరి, యాళ్ల పార్వతమ్మ, వెంకట్, భువనేశ్వరి, శోభ, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మండల పార్టీ అధ్యక్షుడు ప్రత్యేక పూజలు



నార్కెట్పల్లి ప్రభాతవార్త మే 4

మండలంలోనిదాసరి గూడెం గ్రామములో నూతనంగా నిర్మించిన కంఠమహేశ్వర స్వామి గుడిలో నార్కట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి గ్రామ మాజీ ఉపసర్పంచ్, ఉప్పల రామ్ రెడ్డి,వెంకట్ రెడ్డి, పోలగోని సైదులు,నకిరేకంటి రమేష్,నకిరేకంటి సైదులు, రేగట్టే నరసింహ, రేగట్టే నగేష్, పోలగోని సైదులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

మర్రిగూడ,4మే,ప్రభాతవార్త:

కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం కోరారు.ఆదివారం మర్రిగూడలో రైతుసంఘం,సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే కార్మిక వ్యతిరేక 4లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించు కోవాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాల కారణంగా పేద ప్రజల జీవితాలు అతలాకుతలంఅవుతున్నాయని ఆవేధన వ్యక్తం చేశారు.8గంటల పనివిధానాన్ని రద్దు చేసి 12గంటల పనిని చట్టబద్దం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు.వాటిని తిప్పికొట్టేందుకు కార్మికులు ఐక్య ఉధ్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. .ఈ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు అన్నికార్మిక సంఘాలు మద్దతు తెలుపుతున్నాయని, కార్మికులు ఈ సమ్మెనుజయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ర్పుల యాదయ్య,రామలింగచారి, మల్లయ్య,యాదయ్య, పాల్గొన్నారు.

## క్రీడలను ప్రోత్సహించేందుకే వేసవి శిక్షణ శిబిరాలు



చింతపల్లి,4మే,ప్రభాతవార్త:

క్రీడారంగాన్ని ప్రోత్సహించేందుకే వేసవి శిక్షణ శిభిరాలను నిర్వహిస్తున్నట్లు ఎంఈవో నీరుడు అంజయ్య తెలిపారు. కుర్మపల్లి హైస్కూల్లో యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఆదివారం వేసవి ఉచిత శిక్షణ శిభిరాన్ని పాఠశాలహెడ్మాస్టర్ పద్మాచారి అధ్యక్షతన నిర్వహించారు. నీరుడు అంజయ్య,చింతపల్లి ఎస్ఐ యాదయ్యలు క్రీడలను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేవిదంగా ఈ వేసవి క్రీడాశిక్షణ శిభిరాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు.ఈ క్రీడలు ఉదయం 6నుండి 9వరకు,సాయంత్రం 5నుండి 7వరకు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఉచిత క్రీడాశిక్షణను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.కుర్మపల్లి పరిసన ప్రాంతాల గ్రామాల విద్యార్థులకు కబడ్డీ,వాలీబాల్,కంప్యూటర్ బేసిక్స్ నేర్పించుటకు , ఈ శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థిని, విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించి జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.ప్రతి ఓటమి మరో గెలుపుకు నాంది పలుకుతుందని,విద్యఅనేది మనిషికి జ్ఞానాన్ని ఇచ్చి ఎలా మెరుగుపరుస్తుందో అదేవిదంగా క్రీడలు కూడా మన జీవితానికి ఎన్నో పాఠాలు నేర్పుతాయన్నారు.విద్యతోపాటు క్రీడలు కూడా మనలో భాగస్వామ్యం అయినప్పుడు పరిపూర్ణతగల మనిషిగా అభివృద్ధి చెందుతారన్నారు. అనంతరం మండలంనుండి జాతీయ స్థాయి క్రీడాకారులను సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో మర్రిగూడ ఎంఈవో బిట్టు శ్రీనివాస్,విటినగర్ హెడ్మాస్టర్ కృష్ణమ్మ,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లక్ష్మమ్మ,పిఆర్‌టియు ప్రెసిడెంట్ వాసుదేవారెడ్డి,ఎంపీపీస్ కుర్మపల్లి హెడ్మాస్టర్ నారాయణరెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ ఏరిటి మల్లేష్,కట్ట మహేష్,పిడి రెహానా,పిడి తస్లీమ్,పాఠశాల ఉపాధ్యాయులు విజిత,విజయలక్ష్మి,శ్రీనివాస్,క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నారు.





## బాధిత కుటుంబాన్ని పరామర్శించి.. నగదు అందజేత



చిట్యాల రూరల్, మే 04, ప్రభాతవార్త :

చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన బొంత యాదమ్మ ఇటీవల మృతి చెందింది. ఆదివారం ఆమె కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదిన కర్మలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి నర్సింహ గౌడ్ పారిజాత ఆపార్టీ నాయకులతో కలిసి హాజరై యాదమ్మ సమాధి వద్ద పూలు వేసి అంజలి ఘటించి, నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. అనంతరం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు చీమల వీరేశం, పాల సంఘం చైర్మన్ మారగోని యాదయ్య, మాజీ వార్డు సభ్యుడు కాటం సత్తయ్య, మండల నాయకులు మేడబోయిన సత్తయ్య, ముదుపు యాదిరెడ్డి, అంశల శ్రవణ్ కుమార్, మంకాల శ్రీను, గోలి నరేష్, నందిపాటి యాదయ్య, ఓర్సు భిక్షం, వరికుప్పల నర్సింహ, గోలి అరవింద్, యూత్ కాంగ్రెస్ నాయకులు అరూరి శివకుమార్, బైకాని స్వామి పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ నాయకుల పరామర్శ

చిట్యాల, మే 4, ప్రభాతవార్త



మున్సిపాలిటీ లోని రెండవ వార్డు లోని సుందరయ్య కాలనికి చెందిన రిక్షా కార్మికుడు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. ఆయన దశదిన కర్మ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకుడు కోనేటి ఎల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి 50కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగదిండ్ల గణేష్ మరియు కాలనీవాసులు అయినటువంటి మోతూ్కరు వెంకన్న, రాజు, మీసాల అశోక్ .పొన్నాల రాంబాబు. శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే వీరేశానికి పలువురు అభినందనలు

!ప్రభాతవార్త నకిరేకల్ మే 4





నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తన నూతన గృహప్రవేశానికి మంత్రులు, ఎమ్మెల్యేలు,విచ్చేసి వీరేశం దంపతులను ఆశీర్వదించారు, అనంతరం పూజా కార్యక్రమాలు చేపట్టారు, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు, మంత్రులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ,మాజీ మంత్రివర్యులు కుందూరు జానారెడ్డి ,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి , మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ గారు, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు , భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి , నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి , ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి, పలువురు రాజకీయ నేతలు, ప్రముఖులు, నియోజకవర్గ ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




# ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి 23వ వార్షిక మహోత్సవం

**హాలియా, ప్రభాత వార్త, మే 4:**

అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 23వ వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 7గంటలకు గణపతి పూజ , ఎదుర్కోలు మధ్యాహ్న సమయంలో స్వామి వారి కళ్యాణం మహోత్సవాలను పురోహితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం మహానదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పంగ వెంకటేశ్వర్లు, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, కంచోజు కృష్ణమాచారి, అలుగుల



బ్రహ్మానందరెడ్డి, బత్తిని రాము, మేకల పరమేశ, పాతనబోయిన సురేష్, చెన్ను జానారెడ్డి, కట్ల అంజయ్య, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు

## బిజెపి మండల అధ్యక్షుడుగా వనం రామాంజి

**హాలియా, ప్రభాతవార్త, మే 4:**



బిజెపి అనుమల మండల అధ్యక్షుడిగా అనుముల మండలం పేరూరు గ్రామానికి చెందిన వనం రామాంజిని నియమిస్తూ జిల్లా బిజెపి అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఆదివారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వనం రామంజి మాట్లాడుతూ పలు సామాజిక సేవ చేయడం వల్ల ఈ పదవి దక్కిందనీ, నాపై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు అప్పజెప్పిన జిల్లా అధ్యక్షుడికి, సాగర్ నియోజకవర్గం, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## హోం గార్డ్ రామచంద్రం కు ఆత్మీయ వీడ్కోలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

పోలీస్ శాఖలో హోంగార్డ్ గా గత 34 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న రామచంద్రం ను శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు.పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారు అన్నారు .సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు అని కొనియాడారు.

## పలు వివాహా వేడుకలలో పాల్గొనమాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**చందంపేట ప్రభాత వార్త 5**



చందంపేట పెద్దాముల గ్రామానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్త ఉప్పునూతల నాగేష్ లక్ష్మమ్మ కుమారుడు వినయ్అశ్వినీల, విజమూరి గేట్ వద్ద అనూష మల్లేష్ నాయక్ ల ,దేవరకొండ మండలం పెద్ద తండా లో జరిగిన నరేందర్భానుప్రియ ల,చింతపల్లి మండలం గాసిరం తండాలో శిరీష కుమార్ ల, కొండమల్లెపల్లి మండలం దంజిలాల్ తండాలో రజిత రాజేష్ ల, దేవరకొండ మండలం పడమటిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఇప్పలపల్లి అంజి వివాహా వేడుకలలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్, దేవరకొండ వైస్ ఎంపీపీ సుభాష్ గౌడ్ బోయపల్లి రాములు గౌడ్ మాజీ ఉప సర్పంచ్ బొమ్మ వెంకటయ్య ఉప్పునుతల శీను పలువురు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**..పెద్ద అడిశర్లపల్లి,04 మే, ప్రభాత వార్త**

గుడిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1983 84 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులు రెడ్డి బుచ్చిరెడ్డి, సముద్రాల మల్లికార్జున్, శీలం నారాయణ రెడ్డి, నల్ల మల్లయ్య ఉపాధ్యాయులను మండల విద్యాధికారి సముద్రాల శ్రీనివాస్, సీనియర్ ఉపాధ్యాయులు సిహెచ్ వెంకటయ్య ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ కుల శ్రీనివాస్ వారిని ఘనంగా సన్మానించారు, విద్యార్థినీ, విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటన గుర్తు చేసుకొని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు ,ఈ కార్యక్రమంలో పరకాల దామోదర్ రెడ్డి, జి. దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# విచారణలో వెలుగుచూస్తున్న అవినీతి చిట్టాలు

**-అడ్డగోలు నిధుల హస్తం ఎవరిదో ..!**

**-సొసైటీల అక్రమాలపై కొనసాగుతున్న విచారణ -సివిల్‌వర్క్‌ల పేరిట లక్షలు స్వాహా-చేసింది గోరంతా ... ఎత్తింతి కొండత**

**-చేయని పనుల రికార్డులపై కూపీ లాగాల్సిందే-పెట్రోల్‌బంకుల పేరిట భారీ స్కాములు -లక్షలు విలువ చేసే గన్నీ బ్యాగులు మాయం-అడ్వాన్స్‌ల పేరిట లక్షలు డ్రా-ఏడాది తరువాత యం.బీల రికార్డులు-విచారణలోవిస్తుపోయే నిజాలు**

**భువనగిరి, ప్రభాతవార్త :**

సహకార వ్యవస్థకే మచ్చ తెచ్చే తరహాలో కొన్ని సహకార కేంద్రాల నిర్వహకులు అందిన కాడికి అడ్డగోలుగా నిధులను స్వాహా చేస్తున్నారు. రైతు ప్రయోజన కార్యక్రమాల్లో గ్రామాల్లో ఆదర్శంగా నిలవాల్సిన సహకార సంఘాలు ఉమ్మడి నల్గొండ జిల్లాలోని కొన్ని సహాకార సంఘాలు అబాసుపాలు అవుతున్నాయి. డీసీసీబీ జిల్లా చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి సహకార వ్యవస్థనే మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తూ సంస్కరణలకు రూపుదిద్దుతుంటే కొన్ని సహకార కేంద్రాల నిర్వహకులు మాత్రం అందిన కాడికి అడ్డగోలుగా నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్న సంఘటనలు రోజుకో చోట వెలుగు చూస్తూనే ఉన్నాయి. పెట్రోల్‌బంకుల పేరిట, సివిల్‌వర్క్‌ల పేరిట అడ్డగోలుగా పనులు చేపడుతూ ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతూ నీళ్ళలా నిధులను కరగదీస్తున్నారని ఏకంగా రాష్ట్ర స్థాయి కో.ఆపరేటివ్ అధికారులకు ఫిర్యాదులు వెళ్ళిన ఘటనలు లేకపోలేదు. యాదాద్రి భువనగిరి జిల్లాలో కొన్ని సహాకార సంఘాల్లో పాలకవర్గ సభ్యులే కాంట్రాక్టర్‌ల అవతారం ఎత్తి చేసిన పని గోరంత అయితే కొండంత పని జరిగినట్లు సంబంధిత అధికారులచే తప్పుడు రికార్డులు సృష్టించి నిధులను దుర్వినియోగం చేశారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అడ్వాన్స్‌ల పేరిట లక్షల రూపాయలు డ్రా చేసి ఏడాది తరువాత పనులు జరిగినట్లు ఎంబీల రికార్డులు తయారు చేస్తున్నట్లు సహకార సంఘాల్లో చోటుచేసుకున్న అక్రమాలపై విచారణ జరుగుతున్న అధికారుల విచారణలో వెలుగులోకి వచ్చినట్లు విశ్వసనీయంగా తెలిసింది. సహకార సంఘం బైలాన్ ఖాతరు పెట్టి అందిన కాడికి చట్టం లొసుగులను అడ్డం పెట్టుకుని లక్షల రూపాయలను దుర్వినియోగం చేస్తూ తప్పుడు బిల్లులు పెట్టిన సంఘటనలతో పాటు విచారణలో విస్తు పోయే నిజాలు వెలుగు చూస్తున్నట్లు తెలుస్తుంది. గన్ని బ్యాగుల్లో సరైన లెక్కలు చూపకపోవడంతో ఫ్రీ కన్సలెన్షన్ పేరిట సహకార సంఘాలకు వచ్చే లక్షల రూపాయల కమీషన్‌లోనే కోత విధిస్తున్న సంబంధిత నిర్వహాకులు మాత్రం నోరు మెదపకుండా చేతులు దులుపుకోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. గత వారం రోజులుగా యాదాద్రి భువనగిరి జిల్లాల్లో సహకార సంఘాల్లో చోటు చేసుకున్న అవకతవకలపై, బోగస్ ఆడిట్ లెక్కలపై నిగ్గు తేల్చాల్సిందే అంటూ జిల్లా డీసీసీబీ చైర్మన్ సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ కావడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో జిల్లా సహకార అధికారి విచారణ అధికారులను వేయడంతో పాటు నేరుగా క్షేత్రస్థాయిలో సహకార సంఘాల్లో ఏర్పాటు చేసిన వివిధ రకాల పనులను పరిశీలిస్తున్నారు. ఇందులో విచారణలో తమ బండారం ఎక్కడ బయట పడుతుందోనని అవకతవకలకు పాల్పడ్డ అక్రమార్కులు విచారణ అడ్డుకునేందుకు శతవిధాల ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. కాగా ... సహకార సంఘాల్లో చోటు చేసుకున్న అవకతవకల వివరాలు వెలుగులోకి రాకుండా సంబంధిత నిర్వహకులు కొంతమంది పాలక సభ్యులకు పాచికలు ఏరవేస్తూ తమ వైపు తిప్పుకోవడంతో పాటు అన్ని సవ్యంగానే తమ అనుమతుల, తమ తీర్మానాల మేరకే జరిగినట్లు



విచారణకు జరిపే అధికారుల ముందు చెప్పించుకునే ప్రయత్నాలు చేస్తుండడం గమనార్హం. ఇదిలా ఉండగా ... ఎక్కడైనా సహకార చట్టం బైలా, నిబంధనలను తుంగలో తొక్కి నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డట్లు విచారణ తేలితే బాధ్యులపై ఏ స్థాయిలో ఉన్న ఉపేక్షించకుండా చర్యలు తీసుకునే దిశగా జిల్లా డీసీవో మురళీరమణ అడుగులు వేస్తున్నారు. తొలుత నిధుల దుర్వినియోగానికి పాల్పడితే బాధ్యులకు సెక్షన్ 15 కింద నోటీసులు జారీ చేయడం జారీ చేసిన నోటీసులు సంతృప్తి చెందకపోతే దుర్వినియోగం చేసిన నిధులను రికవరీ కోసం సెక్షన్ 60 కింద సర్ఛార్జ్ నోటీసులు ఇవ్వడం సర్ చార్జీల నోటీసులు ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నారు. పాలకవర్గ సభ్యులు నిధుల దుర్వినియోగంలో బాధ్యులైతే సెక్షన్ 34 కింద పదవులను రద్దు చేసే ఆలోచనలు చేస్తున్నారు. ఇందులో సహకార సంఘాల సీఈవోల పాత్ర ఉంటే సెక్షన్ 59 కింద కార్యదర్శులపై వేటు వేసేందుకు జిల్లా అధికారులు సిద్ధం అవుతున్నారు. సర్‌చార్జ్ నోటీసులకు స్పందించకపోతే సెక్షన్ 70 ప్రకారం ఈపీ నోటీసులు జారీ చేసి ఆస్తుల జప్తుకు చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని సంబంధిత అధికారులు తేల్చి చెపుతుండడంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయి. కాగా .. సహకార వ్యవస్థకే మచ్చ తెచ్చే తరహాలో వ్యవహరించిన అక్రమార్కులపై జరుగతున్న విచారణ తీరుపై డీసీసీబీ జిల్లా చైర్మన్ ప్రత్యేక నిఘా పెట్టి పూర్తి స్థాయి వివరాలను ఏ మేరకు ఆరా తీస్తున్నారో ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నట్లు సమాచారం.

# ప్రాజెక్టులలో పూడిక తీత పనులకు శ్రీకారం

*-నాగార్జున సాగర్, ఎస్.ఆర్.ఎస్.పి లలో పేరుకు పోయిన మట్టి,ఇసుక.- నీటి సామర్థం పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం.*

*-ఆరు దశాబ్దాలుగా పూడికతీత చేపట్టక పోవడంతో తగ్గిన నీటి లభ్యత- మునేరు నుండి వరద కాలువ ద్వారా పాలేరుకు 10 టి.యం. సి ల నీరు*

*- పాలేరు నుండి ఎత్తిపోతల పధకం ద్వారా మోతే మండలానికి నీరు - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి..*

*.కోదాడ మే 4, ప్రభాతవార్త :*

రాష్ట్ర వ్యాప్తంగా మేజర్ ప్రాజెక్టులలో పూడిక తీత పనులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.నీటి సామర్థం పెంచేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమానికి అంకురార్పణ చుట్టిందని ఆయన వెల్లడించారు. జాతీయ కార్యక్రమంగా పూడిక తీత పనులు మొదలు పెట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఆదివారం ఉదయం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఆయన నీటిపారుదల శాఖాధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తేజ నందలాల్ పవార్, నీటిపారుదల శాఖా సి.ఇ



రమేశ్ బాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాగార్జునసాగర్,శ్రీరాంసాగర్ ప్రాజెక్టులలో మట్టి,ఇసుక పేరుకు పోవడంతో నీటి సామర్థం తగ్గి పోయిందన్నారు. ఆరు దశాబ్దాలుగా పూడిక తీత పనులు చేపట్టక పోవడంతో నీటి లభ్యత తగ్గి పోయి టైల్ ఎండ్ భూములకు సరిపడా నీరు అందడం లేదన్నారు.ఖమ్మం జిల్లాలో నిర్మిస్తున్న సీతారాం సాగర్ ప్రాజెక్టుకు 67 టి.యం.సి ల గోదావరి జలాల నీటి కేటాయింపును కాంగ్రెస్ ప్రభుత్వం సాదించిందన్నారు.మునేరు నుండి పాలేరు రిజర్వాయర్ కు వరద కాలువ ద్వారా 10 టి.యం.సి ల నీటిని తరలించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.తద్వరా పాలేరు వద్ద ఎత్తిపోతల పధకం నిర్మించి నియోజకవర్గ పరిధిలోని మోతె మండలానికి నీరు అందించ నున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. నియోజకవర్గ పరిధిలో రెడ్ల కుంట, ఉత్తం పద్మావతి, ఆర్.9 లిఫ్ట్ ఇరిగేషన్ పనులపై సమీక్ష నిర్వహించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



*మఠంపల్లి. మే 04 ప్రభాతవార్త.*

మఠంపల్లి మండల కేంద్రంలోని వివేకవర్ధిని ఉన్నత పాఠశాలలో 1999 2000 సంవత్సరంలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో పదవ తరగతి పూర్తి అయ్యి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలన ఘనంగా జరుపుకున్నారు చిన్ననాటి మిత్రులందరూ కలిసి ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ 25 సంవత్సరాల తర్వాత కలవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు అందరూ కలిసి ఆటపాటలతో సంతోషంగా గడపటం ఎంతో అనుభూతిని కలిగించిందని పలువురు విద్యార్థులు అన్నారు

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన ఎస్పీ నరసింహ



*హుజూర్ నగర్ టౌన్, మే 4, ప్రభాతవార్త :*

సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఆదివారం హుజూర్ నగర్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో ని లా అండ్ ఆర్డర్ విషయం లో పోలీ స్ శాఖ తీసుకుంటున్న జాగ్రత్త చర్య లు పోలీస్ శాఖ పని ప్రగతి ని ఆయన మంత్రికి వివరించారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



*గట్టుప్పల్4,మే,ప్రభాతవార్త:*

నల్లగొండ జిల్లా గట్టుప్పల్ మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1999-2000 విద్యాసంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యావిద్యార్థులు 25ఏళ్ల తరువాత ఆత్మీయ సమ్మేళనంగా ఆదివారం పాఠశాలలో మళ్లీ కలుసుకున్నారు.ఎంతో ఉత్సాహభరితంగా జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు గత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందభరితంగా గడిపారు.ఈ సందర్భంగా వారు తమకు మార్గదర్శకులైన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి అమృత దేవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఇలాంటి సమ్మేళనాలు విద్యార్థుల మద్య బంధాలను బలపరచడమేకాకుండా పాఠశాల అభివృద్ధికి పెద్ద భారం మోస్తాయని అభిప్రాయపడ్డారు.వారు పాఠశాల అభివృద్ధికి తమవంతుగా సహకారాన్ని అందజేస్తామని తెలియజేశారు.ఈ సంఘటన విద్యార్థుల జీవితాల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్తయ్య, వెంకటేశ్వర్,ఉపేందర్,ఖైరుద్దీన్,లక్ష్మారెడ్డి,పూర్వ విద్యార్థులు అల్వాల్ రెడ్డి,లింగస్వామి,కొండయ్య,విజయ్,సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టులపై కాల్పులు ఆపి, శాంతి చర్చలు జరపాలి

*గట్టుప్పల్4,మే,ప్రభాతవార్త:*



శాంతి చర్చల ద్వారానే సమస్యలకు పరిష్కారం సాధ్యమవుతుందని,మావోయిస్టులపై కొనసాగుతున్న కాల్పులను తక్షణమే నిలిపివేయాలని గట్టుప్పల్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన ఈ మాటలు చెప్పారు.ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని,అయితే కేంద్రం బూటకపు ఎన్‌కౌంటర్లద్వారా మావోయిస్టులను టార్గెట్ చేయడమే లక్ష్యంగా పెట్టుకోవడం సిగ్గుచేటని విమర్శించారు.మావోయిస్టులు తమ సిద్ధాంతాల ప్రకారం అణచివేతకు వ్యతిరేకంగా పోరాడుతున్నారని,ప్రజలను దోపిడీ వ్యవస్థలు దోచుకుంటున్న వేళ,కాపాడాల్సినవారు కార్పొరేట్ వర్గాలకు కొమ్ముకాస్తున్నారని అన్నారు. అలాంటి పరిస్థితుల్లో ప్రశ్నిస్తున్న మవోయిస్టులను కాల్చి చంపడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన అన్నారు.ప్రభుత్వాలు ప్రజల హక్కులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా ఆ హక్కులకోసం పోరాడేవారిని శత్రువులుగా చూడడం సరికాదని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు వెంటనే ప్రారంభించాలని కర్నాటి మల్లేశం డిమాండ్ చేశారు.

## ఆదర్శ పాఠశాలలో ఇంటర్ అడ్మిషన్లకు దరఖాస్తుల స్వీకరణ

*మునగాల మే 4 ప్రభాతవార్త*



ఆదర్శ పాఠశాలలో అడ్మిషన్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ బూర.సైదయ్య గౌడ్ తెలిపారు.ఈ విద్యా సంవత్సరం ఇంటర్ ఫలితాలలో 99!! ద్వితీయ సంవత్సరంలోనూ, 93!! ప్రథమ సంవత్సరం ఫలితాలను సాధించినట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోని మోడల్ స్కూల్ లలో ప్రథమ స్థానంలో నిలిచిన మునగాల మోడల్ స్కూల్‌లో 202526 విద్యా సంవత్సరానికి ప్రథమ సంవత్సరం అడ్మిషన్లకు దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా స్వీకరిస్తున్నారన్నారు .ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ , బైపీసీ, సిఇసి, యం ఇ సి గ్రూపులకు సంబంధించి ప్రతి గ్రూపులో40 సీట్ల చొప్పున అడ్మిషన్లు ఇవ్వనున్నామన్నారు. పది పాస్ అయిన ప్రతి విద్యార్థి ఎటువంటి ఫీజు లేకుండానే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఈనెల 5 నుంచి 20 వ తేదీలోపు ఈ అవకాశం ఉంటుందని ఎంపికైన విద్యార్థుల జాబితా మే 26న పాఠశాల నోటీసు బోర్డుపై ప్రదర్శించనున్నట్లు తెలిపారు. మే 27 నుంచి 31 వరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్, సీట్ల కేటాయింపు జరుగుతుందన్నారు.పీఎం శ్రీ పథకం ద్వారా ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల కన్నా మెరుగైన తిగిలి ల్యాబ్స్, కంప్యూ టర్ ల్యాబ్స్, హెల్త్ ఎడ్యుకేషన్ ల్యాబ్స్, లైబ్రరీ సౌకర్యాలతో పాటు బాలి కలకు ఉచిత హాస్టల్ సౌకర్యం కూడా కల్పించబడుతున్నట్లుఈ అవకాశా న్ని నిరుపేద కుటుంబాల విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## తెలుగు రాష్ట్రాల స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

*హుజూర్‌నగర్‌టౌన్ మే 4 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో దారా రాంబాబు మెమోరియల్ రెండు తెలుగు రాష్ట్రాల క్రికెట్ పోటీలు ఆదివారం పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంప్ గ్రౌండ్‌లో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సాముల రామిరెడ్డి ప్రారంభించారు. దారా రాంబాబు సంస్మరణసభ సీనియర్ క్రీడా కారుడు దొంతగాని రాజారమేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా సిఐ జి.చరమందరాజు మాట్లాడుతూ చనిపోయిన స్నేహితుడి జ్ఞాపకార్థం ఆటల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. యువత చదు వుతో పాటు క్రీడలలో రాణించి శారీరక ధారుడ్యాన్ని పెంపొందించు కోవాలన్నారు. క్రీడాకారులకు విద్య,ఉద్యోగాల్లో రిజర్వేషన్లు సైతం కల్పించడం జరుగుతుందని, తల్లిదండ్రులు పిల్లల చదువుతోపాటు క్రీడా నైపుణ్యాలను నేర్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్‌దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు,క్రీడాకారులు బొప్పని వెంకటేశ్వర్లు,గొంగటి మధుసూ దన్‌రెడ్డి, మాబాషా, బెల్లంకొండ ఉపేందర్,క్రికెట్ కోచ్ ఖాజా,పండ్ల హుస్సేన్‌గౌడ్,బెల్లంకొండ అమర్,మోహన్‌బాబు,దేవిశెట్టి రవి,గొల్లగోపు నవీన్,గణపతిరాజు,కర్నె కృష్ణతదితరులు పాల్గొన్నారు.

## 7 నుండి ఉచిత వాలీబాల్, కబడ్డీ శిక్షణ

*హుజూర్‌నగర్‌టౌన్ మే 4 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని వి.వి.ఎం పాఠశాలలో ఈనెల 7 నుంచి జూన్ 4 వరకు శాంతిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వాలీబాల్, కబడ్డీ శిక్షణ అందిస్తున్నట్లు రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి చందా సుధాకర్‌రెడ్డి ఒక పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు. ఈ వేసవిలో అందిస్తున్న ఉచిత శిక్షణను విద్యార్థులు,యువకులు ఫిజికల్ ఎడ్యుకేషన్‌తోపాటు హెల్త్ జాగ్రత్తలు శిక్షణ ద్వారా తెలుసుకోవాలని అన్నారు. శిక్షణలో అనుభవజ్ఞులైన వ్యాయామ ఉపాధ్యాయుల చేత ప్రతిరోజు ఉ దయం 5.30గం.ల నుంచి 8.30గం.ల వరకు అలాగే సాయంత్రం 4.30గం.ల నుంచి 6గం.ల వరకు ఉచిత శిక్షణ అందించబడుతుందని ఆసక్తి ఉన్న యువకు లు, విద్యార్డులు,క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.

మఠంపల్లి. మే 04 ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు.

# బిఆర్ఎస్ నిరక్ష్యంతో సాగునీటి రంగం నిర్వీర్యం

## నది జలాల పంపిణీలో తెలంగాణకు అన్యాయం

## జిల్లాలో 80 ధాన్యాన్ని కొనుగోలు చేశాం

## సన్న బియ్యం పథకం దేశానికే ఆదర్శం

మిర్యాలగూడ. ప్రభాతవార్త:








టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులను పట్టించుకోకుండా సాగునీటి రంగాన్ని నిర్వీర్యం చేసిందని, దానిని సరి చేసి తెలంగాణకు న్యాయం జరిగే విధంగా బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన 811 టిఎంసి వాటాలో తెలంగాణకు 70!! కేటాయించేలా బ్రిజేష్ కమిటీ తమ బాధని వినిపించి నీటి పంపకాలని ఉంది ఓపెన్ చేశామని రాష్ట్ర సాగునీటి, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎస్ పి కన్వెన్షన్ హాల్ లో ఉమ్మడి నల్గొండ జిల్లా సాగునీటి సరఫరా, పౌరసరఫరాల శాఖ, జిల్లాలో పెండింగ్ లో ఉన్న పలు అభివృద్ధి పనులపై సహచర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ్యులు, అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పాలకులు కాళేశ్వరం ప్రాజెక్టు పై దృష్టి పెట్టి దక్షి ణ తెలంగాణ ప్రాజెక్టులను నిరక్ష ్యం చేసిందన్నారు. బడ్జెట్లో 23 వేల కోట్ల రూపాయలు సాగునీటి రంగానికి కేటాయించడంతోపాటు, సాగునీటి రంగాన్ని బలోపేతం చేసేందుకు 1100 మంది ఇంజనీర్లతో పాటు 1800 మంది లస్కర్ల నియామకం చేపట్టినట్టు తెలిపారు. దేశంలోనే రికార్డ్ స్థాయిలో ఖరీఫ్, రబీ సీజన్ లో 280 లక్షల మెట్రిక్ అన్నలు వరి ధాన్యం పండించిందన్నారు. యాసింగిలో సాగు చేసినా సన్న రకం ధాన్యాన్ని కూడా 500 రూపాయల బోనస్ ఇస్తామని, పండించిన పంట ప్రతి చివరి గింజ వరకు కూడా ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందన్నారు. అనంతరం మాట్లాడిన రాష్ట్ర రోడ్డు !! భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 17 నెలల్లోఎం పి, ఎమ్మెల్సీ ఎన్నికల సమయం పోను మిగిలిన కాలంలో పెండింగ్ లో ఉన్న వైద్య కళాశాలను పూర్తి చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదలకు ప్రభుత్వచౌ క ధరల దుకాణాల ద్వారా అందించే సన్నబియ్యం పథకం తనకు ఎంతో నచ్చిందని, దీంతో పేదల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామన్నారు. గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యం 80!! పక్కదారి పట్టాయని, సన్న బియ్యం పథకంలో వినియోగదారులు నాలుగు రోజుల్లోనే సరుకులు తీసుకుంటున్నారన్నారు. పదేళ్లు ఫామ్ హౌస్ లో పడుకొని లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డ పెద్దమనిషి తెలంగాణకు మొదటి శత్రువు కాంగ్రెస్ పార్టీ అనడం శోచనీయమన్నారు. జిల్లాలో ఇప్పటికే 80!! ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి కొనుగోలు చేసి సకాలంలో బిల్లుల ను అందించినట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తాము ఎల్లప్పుడూ ముందుంటామన్నారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం తదితర ప్రాంతాల నుండి ధాన్యం రవాణాను నిలువరించి జిల్లా రైతులకు న్యాయం చేయాలన్నారు. సాగునీటి శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ అండ్ మేనేజ్మెంట్ క్రింద చేపట్టిన పనులను సత్వరమే పూర్తి చేసి సకాలంలో సాగునీటిని విడుదల చేయాలన్నారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గంధ మల్ల ప్రాజెక్టు కింద భూసేకరణ పెండింగ్లో ఉందని, భూములు కోల్పోయిన రైతుల కు ధర విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పిల్లయిపల్లి ,ధర్మారెడ్డి కాల్వల పనులను వేగవంతం చేయాలని కోరారు.శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న నాలుగు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరుతూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారుదేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ మాట్లాడుతూ తన నియోజకవర్గంలో చింతపల్లి, కిష్టం పల్లి కింద భూసేకరణను కొనసాగుతున్నదని, నక్కలగండి రిజర్వాయర్ సెంటర్లు పూర్తి చేయాలని, కోరారు.నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్టేజ్ టు కు సంబంధించిన అనుమతులు వెంటనే ఇప్పించాలని అన్నారు.భువనగిరి ఎమ్మెల్యే కుంభం పాటి అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన రెండు రోజుల్లోనే రైతులకు నిధులు ఇస్తున్నామని తెలిపారు.మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు కింద కిస్టాపురం వరకు కాల్వను పొడగించాలని కోరారు.ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ దున్నపోతుల గండి భూసేకరణను పూర్తి చేయాలని కోరారు .ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ దేవరకొండ , మునుగోడు నియోజకవర్గాల లో అత్యధిక ఫ్లోరైడ్ పిడిత ప్రాంతాలను డిండి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి నీరందించాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల సమీక్ష సందర్భంగా పెండింగ్లో ఉన్న భూసేకరణ, ఇతర సమస్యలకు సంబంధించి వివరణలు ఇచ్చారు. సమావేశంలో ఇరిగేషన్ ప్రధాన కార్యదర్శి రాహుల్ బొజ్జ, సివిల్ సప్లై ప్రిన్సిపల్ సెక్రెటరీ చౌహాన్, ఐ ఎన్ పి ఆర్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి కలెక్టర్లు తేజస్ నందాలాల్, హనుమంతరావు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.




## రైతు ముంగిట్లోకే శాస్త్రవేత్తలు

## కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## ఏ ఆర్ ఎస్ అధిపతి డాక్టర్ లింగయ్య

త్రిపురారం. ప్రభాతవార్త:



రైతుల శ్రేయస్సు కోసం ఆచార్య జయశంకర్ విశ్వవిద్యాలయం ప్రతిష్ట ప్రోగ్రాం పంపించిన “రైతుల ముంగిట్లోకే శాస్త్రవేత్తలు“ అనే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కంపాస్ సాగర్ వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ లింగయ్య అన్నారు. ఆదివారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈనెల 5 నుండి వ్యవసాయంలో రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు పరిష్కారంతోపాటు ఆచరించవలసిన మేలైన యాజమాన్య పద్ధతులను రైతుల వద్దకే వచ్చి చర్చించేందుకు జూన్ 13 వరకు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని తమ పరిశోధన స్థానం, స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం వివిధ విభాగాల శాస్త్రవేత్తలు, వ్యవసాయ పాలిటెక్నిక్ అధ్యాపక బృందం తో పాటు వ్యవసాయ అధికారులు నాలుగు బృందాలుగా ఏర్పడి తిప్పర్తి, తిరుమలగిరి (సాగర్) త్రిపురారం, నిడమనూరు, హాలియా, మిర్యాలగూడ మండలాలలోని వివిధ గ్రామాలను సందర్శించి యూరియా వాడకాన్ని తగ్గించడం, సాగునీటి యాజమాన్య పద్ధతులు, పంట మార్పిడి, పర్యావరణ పరిరక్షణ, పురుగుల మందుల వినియోగం తదితర పలు అంశములపై రైతులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

## శ్రీ కంఠ మహేశ్వర స్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి

సంస్థాన్‌నారాయణపురం, మే 4 ప్రభాతవార్త



ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సంస్థాన్‌నారాయణపురం మండలం మల్లారెడ్డిగూడెంలో నిర్వహిస్తున్న సురమాంబ సమేత శ్రీ కంఠ మహేశ్వర స్వామి నూతన విగ్రహా ప్రతిష్టా, కల్యాణ మహోత్స వాలకు ఆదివారం మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశం, పాల్వాయి శ్రవంతిరెడ్డిలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ముఖ్య అతిధులను ఘనంగా సత్కరించారు. వేడుకల్లో ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ అధ్వర్యంలో ఎమ్మెల్సీ సత్యంకు ఘన సన్మానం

మిర్యాలగూడ, మే 4 ప్రభాతవార్త



మిర్యాలగూడకు తొలిసారిగా వచ్చిన ఎమ్మెల్సీ, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటిసత్యంను స్థానిక పార్టీ కార్యాలయంలో అదివారం ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలోసిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శులు ఎండిసయీద్, జిల్లా యాదగిరి, దళితహక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వల్లంపట్లవెంకన్న, పోలేపల్లి ఉదయ్, వెంకన్న, బంటు రాజేశ్వరి, బంటు బుచ్చయ్యలున్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన

చౌటుప్పల్, మే 4 ప్రభాతవార్త

రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన సింగిల్‌విండో ఆధ్వర్యంలో చౌటుప్పల్ ఎఎంసి, డి.నాగారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన కేంద్రాలను ఆయన సందర్శించి కాంటాలు చేస్తున్న తీరును పరిశీలించారు. వేగవంతంగా కాంటాలు చేయాలని, కాంటాలు అయిన ధాన్యంను వెనువెంటనే మిల్లర్లకు తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఈఓ వై.రమేష్, కేంద్రాల ఇంచార్జీలు బి.అనిల్, ఎం.మహేష్, రైతులు తదితరులున్నారు.



# అలుపెరగని పోరాట యోధురాలు కన్నమ్మ: చావా వెంకటరెడ్డి

*హుజూర్ నగర్ టౌన్, ప్రభాత వార్త :*

అలుపెరుగని ఉద్యమ పోరాటాలతో కమ్యూనిస్టు మహిళా సమర యోధురాలు పేరుగాంచిన గొప్ప నాయకురాలు దివంగత పశ్య కన్నమ్మ అని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట రెడ్డి అన్నారు. ఆదివారం పశ్య కన్నమ్మ చిత్రపటానికి ఆమె నివాస గృహంలో పూలమాలలు వేసి నివాళి అర్పించ డంతోపాటు కుటుంబ సభ్య లను పరామర్శించి ప్రగాఢ విప్లవ సానుభూతిని తెలిపారు. నాటి తెలంగాణ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమంలో హుజూర్ నగర్ తాలూకా



ప్రాంతంలో గుర్తొచ్చేది పశ్య రాంరెడ్డి, కన్నమ్మ కుటుంబమే అన్నారు. ఒక పోరాటయోధుడు దొంతి రెడ్డి శంబిరెడ్డి సోదరీమణిగా, మరొక పోరాటయోధుడు రామ్ రెడ్డి సతీమణిగా పశ్య కన్నమ్మ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జీవితాంతం పేద కార్మిక కర్షక, మహిళల పక్షాన ఎనలేని రాజి లేని పోరటాలు చేశారని గుర్తు చేశారు. ఆమె నాయకత్వాన్ని స్ఫూర్తిగా తీసు కొ ని ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాల్సి న బాధ్యత ఆమె కుటుంబ స భ్యులపై, ఈ ప్రాంత సిపిఐ అనుబంధ యువత, మహిళల పై ఉందని పేర్కొ న్నారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ, ప్రియదర్శిని విద్యాసంస్థల కర స్పాండెంట్ పశ్య శ్రీనివాస రెడ్డి, సిపిఐ నాయకులు గన్నా చంద్రశే ఖర్, ఎల్లా వుల రాములు, బెజవాడ వెంకటే శ్వర్లు, సిపిఐ నాయకులు మామిడి వెంకటేశ్వర్లు, పుస్తెల సృజన, కొప్పోజు సూర్య నారాయణ, ఎల్లావుల రమేష్, ఇతర సిపిఐ నాయకులు, బంధువు లు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దేశ రక్షణ విషయంలో కేంద్రం తీసుకునే నిర్ణయాలకు మద్దతు

## చాడ వెంకటరెడ్డి

*హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త*

:భారత దేశ శాంతి, రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకునే రాజ్యాంగబద్ధం నిర్ణయాలకు మద్దతు తెలుపుతామని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ భద్రత, అభివృద్ధిని నష్టపరిచే తీవ్రవాద చర్యలను వామపక్ష పార్టీ సమర్థించదన్నారు. ఉగ్రవాద దాడులను అన్ని పక్షాల లాగానే మానవతా వాదానికి వ్యతిరేకమైన హింసగా వ్యతిరేకిస్తూ వారి చర్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. తుపాకుల ద్వారానే చరిత్ర మారుతుందనే సిద్ధాంతానికి తమ పార్టీ వ్యతిరేకం అన్నారు. అనేక సమస్యల పరిష్కారం కొరకు చర్చల ద్వారానే సాధ్యమని సిపిఐ పార్టీ నమ్ముతుందన్నారు. కర్రే గుట్ట కూంబింగ్ ఆపరేషన్ ను వెంటనే నిలిపివేసి మావోయిస్టులతో శాంతియుతంగా చర్చలు జరిపి కేంద్ర ప్రభుత్వం ఎన్ కౌంటర్లను నివారించి శాంతిని నెలకొల్పాల్సి న అవసరం ఉందన్నారు. ఈ సమయంలో మావోయిస్టుల కూడా చట్టపరంగా ఉద్యమాలు చేసి ప్రజల్లో మార్పు తీసుకొచ్చేందుకు కృషి చేయాలని పిలుపునిస్తు న్న ట్లు తెలిపారు. భారత్ పాకిస్తాన్ల మధ్య ఉన్నది హిందూ ముస్లింల సమస్య కాదని కాశ్మీర్ లో ఉన్న ఉగ్రవాద సమస్యను అలా చూడవద్దన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ, ఎన్నికల హామీలను సక్రమంగా అమలు చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్యపద్మ, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాంతయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజయ్ నాయక్ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన, సిపిఐ జిల్లా ప్రధాన ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వ ర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొడ్డ వెంకటయ్య, కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, యల్లావుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

*గరిడేపల్లి, మే 4, ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని మండల సిపిఐ కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు కోరారు. పొనుగోడు గ్రామంలో ఆదివారం జరిగిన సిపిఐ సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో రాజకీయాలకతీతంగా అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లను మందులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గత పది సంవత్స రాలుగా అధికారంలో ఉన్న బిఆర్ ఎస్ ప్రభుత్వం పేదలకు నిండు ఇవ్వలేదని తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలు లక్షల మంది వానకు కురిసే, ఎండకు ఎండే ఇళ్లలో బిక్కుబిక్కుమంటూ నేటికీ నివసిస్తున్నారని తెలిపారు. ఎంతోమంది పేదలు సరైన గూడు లేక తుఫాన్ వచ్చిందంటే కుటుంబం మొత్తం వర్షంలోనే ఉండే పరిస్థితి ఉందని, దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను పేదలకు అందిస్తుందని ప్రజలు ఆశతో ఉన్నారని తెలిపారు. ఇందిరమ్మ అర కోరగా కాకుండా అర్హులైన అందరికీ ఇవ్వాలని, పేదవారికి అసలు ఇల్లు లేక నిరాశ్రయులుగా ఉన్న వారికి మొదటి ప్రాధాన్యతలో కేటాయించాలని కోరారు. సమావేశం అనంతరం పోనుగోడు గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. తెలంగాణ సాయుధ




పోరాట యోధులు పొనుగోడు మాజీ సర్పంచ్ అనుమల లింగయ్య స్తూపం వద్ద నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బిల్లా కనకయ్య, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజన్ రెడ్డి, సిపిఐ గ్రామ కార్యదర్శి వేశాల ఆంజనేయులు, బోధ వీరారెడ్డి, వేశాల సత్యనారాయణ, అనుమల విజయ్ కుమార్, బాల్తు పుల్లమ్మ, బిక్షం, వెంకటప్పయ్య, లక్షి ్మ పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*నేరేడుచర్ల మే 4 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200910 సంవత్సరం లో పదవ తరగతి విద్యను అభ్యసించినపూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఉత్సాహంగా ఉల్లాసంగా జరుపుకున్నారు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బిక్షమయ్య, కరీం, ఉమాశంకర్, చిన్నయ్య, చంద్రశేఖర్, వెంకట్ నారాయణ నాయక్, సువర్ణ, కాటయ్య, వెంకట మహేష్, శ్రీనివాస్, శ్రీను, శంకర్ నాయక్, ఎండి హుసేన్, విజయ్ కుమార్, చైతన్య, లక్ష్మారెడ్డి లు పాల్గొని మాట్లాడుతూ ఏ వ్యక్తికైనా తల్లిదండ్రులు మొదటి గురువులైతే, విద్యను బోధించిన గురువు రెండవ గురువని, నవ మాసాలు మోసి కనీ పెంచితే, భాహ్య ప్రపంచానికి క్రమశిక్షణ, మంచి నడవడిక ఎలా ఉండాలో తెలియజేసేది గురువు అని, జీవితంలో మరపురాని రూపం బాల్యం అని అలాంటి బాల్యంలో చదువు చెప్పిన గురువులను సన్మానించడం గొప్ప విషయమని అన్నారు. పదిహేను సంవత్స రాల తర్వాత కలుసుకున్న స్నేహితులు చిరునవ్వులతో, ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. తమకు



విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువులను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. వివిధ వృత్తులలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో కలసి తిరిగి తమ అనుబంధాలను స్మరించుకున్నారు. తమ విద్య, వైవాహిక, ఉద్యోగ జీవిత విశేషాలు కుటుంబ నేపథ్యాల విషయాల గురించి తెలుసుకొని, ఆనందోత్సాహాలతో గడిపారు. ఈ కార్యక్రమములో అధ్యాపకులతో పాటు 35 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీసూర్యదేవునికి ఘనంగా సహస్రనామ అర్చనలు

*మేళ్లచెరువు మే 4 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీనగర్ కాలనీ లో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో ఆదివారం సందర్భ ంగా శ్రీసూర్యదేవునికి సహస్రనామ అర్చనలు, సూర్య నమస్కారములు, అభిషేకములు, హారతులు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి.




## కార్మికులకు సంక్షేమ పథకాలు, రేషన్ కార్డులు అందించాలి

*హుజూర్ నగర్ టౌన్, , ప్రభాత వార్త :*



పట్టణంలో సొంత ఇల్లు లేని పెయింటర్ కార్మికులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కొత్త రేషన్ కార్డులు మంజూ రు చేయాలని సిఐటియు అనుబంధ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ పట్టణ కన్వీనర్ షేక్ నాగుల్ మీరా ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక సిఐటి యు శిల్పకళ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో బహుళ అంతస్థులకు రంగులు దిద్దే కార్మికులకు రేషన్ కార్డులు, సొంత ఇల్లు లేక అవస్థలు పడుతున్నారని, గత ప్రభుత్వం హయాంలో రేషన్ కార్డులు వస్తాయని ఆశించిన రాలేదని ఇప్పటికైనా రేషన్ కార్డులు అర్హులకు అందించి ఆదుకో వాలని, అలాగే పట్టణ పరిధిలో రామ స్వామి గుట్టవద్ద నిర్మిస్తున్న సింగిల్ బెడ్ రూమ్ ఇండ్లను కార్మికులకు మంజూరు చేయాలని కోరారు, వెల్ఫేర్ బోర్డు లో కార్మిక కుటుంబాల పెండింగ్ క్లైమ్ లను పరిష్కరించడంలో ప్రభు త్వం నిరక్ష ్యం వహిస్తుందని, వెల్ఫేర్ బోర్డులో పేరు నమోదు చేసుకొని రెన్యువల్ కోల్పోయిన కార్మికులకు ప్రభుత్వమే రెన్యువల్ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మే 11న జరి గే పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మండల మహాసభ ను జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పెయింటింగ్ కార్మికులు అమరబోయిన నాగేంద్ర బాబు, భారతం రాజేష్, అనబత్తుల శ్రీను, ఇంటి నాగరాజు, తురక నరేష్, పెదకాసు సారయ్య, కాసరపు నరేష్ నాయుడు సూర్య తదితరులు పాల్గొన్నారు.

## టోల్ రుసుము మినహాయింపు పట్ల హర్షం



*నేరేడుచర్ల మే 4 ప్రభాతవార్త*

జడ్చర్ల భద్రాచలం రహదారి ఆలగడప టోల్గేట్ యాజమాన్యానికి అఖిలపక్ష నేతలు కృతజ్ఞతలు తెలి పారు. టోల్గేట్ సమీపంలోని పట్టణ ప్రజల వాహనాలకు టోల్ రుసు ము నుండి మినహాయింపు ఇవ్వాలని కోరిన మేరకు ఆమోదం తెలిపి అనుమతించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆదివారం టోల్గేట్ మేనేజర్ ఇబ్రహీం ను కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష పార్టీల నేతలు నూకల సందీప్ రెడ్డి, బచ్చలకూరి ప్రకాష్, దొండపాటి అప్పిరెడ్డి, కత్తి శ్రీనివాస్ రెడ్డి, సరికొప్పుల నాగేశ్వరరావు, మద్రు శ్రీను, సామాజిక కార్యకర్త యారవ



సురేష్, గోపిశెట్టి సతీష్ పాల్గొన్నారు.

## సన్నబియ్యం పథకం దేశానికే ఆదర్శం

*చింతలపాలెం ( ప్రభాత వార్త) మే 4 :*

ధనికులతో పాటు నిరుపేదలు కూడా సన్న బియ్యం తినాలనే ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పథకం ప్రవేశ పెట్టిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరాల కొండారెడ్డి అన్నారు. ఆదివారం కిష్టాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ షేక్ మునాఫ్ ఇంటి వద్ద సన్న బియ్యంతో వండిన భోజనాన్ని తిన్నారు. అనంతరం మాట్లాడుతూ ముందుగా ఇంత అద్భుతమైన పథకాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో హుజూర్నగర్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బొబ్బా కోటిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ చిలకల శ్రీనివాసరెడ్డి, గోపాల్ రెడ్డి, లకావత్ సైదులు, గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా, కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, బొబ్బ

# రైతులను ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

తుర్కపల్లి, మే 4 (ప్రభాతవార్త)

ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బంది పెడుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు, వీరారెడ్డిపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నెల క్రితం అకాల వర్షాలతో ఇప్పటికే మండలంలో పంటలు దెబ్బతిని ఉన్న కొద్దిపాటి పంట తీసుకొచ్చి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పోస్తే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారుల ముందు చూపు లేకుండా



నిరక్ష్యంగా ధాన్యాన్ని కాంటా పెట్టక, అమ్మాలీలను పెట్టక, ధాన్యం కొనుగోలు చేయక రైతులను నిలువెత్తు ముంచుతునని అన్నారు. ఇకనైనా తక్షణమే కూలీలను సమకూర్చి ధాన్యమును కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ అనేక రకాల సంక్షేమ పథకాలు అందుబాటులోకి తెచ్చారని, అట్టి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేయకుండా నిర్వీర్యం చేస్తుందని అన్నారు. బిజెపి కుల గణన చేస్తానడం దేశానికే ఆదర్శనీయమని అన్నారు. రైతులకు కావలసిన అన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలను కేంద్రం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బానోతు శ్రీను నాయక్, జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్, కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకటేష్, మేకల పాండు, రమేష్ నాయక్ ,కందుకూరి వేణు ,చాంద్ పాషా, భాస్కర్, గుండెబోయిన మల్లేష్, ఆకుల భాస్కర్, మల్లేష్, తాడికొండ నరసింహులు, ఏషా బోయిన నాగరాజు, నల్ల మహేష్, ప్రకాష్, భాను, మహేష్, తదితరులు

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ ఆహ్వాన పత్రిక అందజేత

తుర్కపల్లి, మే 4 (ప్రభాతవార్త)

తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలోని శ్రీ వెంకటగిరి లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను గ్రామస్తులు ఆదివారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దంపతులకు అందజేశారు. ఈనెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు శ్రీ వెంకటగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 10న సాయంత్రం నాలుగు గంటలకు స్వామివారి దిగువ సన్నిధిలో గణపతి పూజ, స్వస్తి వాచనం, పుణ్యాహవాచనం, అఖండ దీప స్థాపన, అంకురారోపణం, 11న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి జన్మ నక్షత్రం సందర్భంగా మూలవిరాట్ కు అభిషేకం



ధ్వజస్తంభ పూజ, శ్రీ లక్ష్మీనరసింహస్వామికి క్షేత్ర పాలకుడైన శ్రీ సువర్చల సహిత ఆంజనేయ స్వామికి సింధూర అలంకరణ, ఆకు పూజ, పతక ఆవిష్కరణ, మంగళహారతి, తీర్థప్రసాద వితరణ, స్వామివారి దిగువ సన్నిధిలో హవాయిత దేవతా పూజలు సుదర్శన శతక పారాయణం, అగ్ని ప్రతిష్ట, గణపతి హోమం, నవగ్రహ హోమం, విశ్వకళ్యాణమే జయంగా మహా సుదర్శన హోమం, పూర్ణాహుతి, కలశుద్వాసన, సంప్రోక్షణం, తీర్థ ప్రసాద వితరణ, స్వామివారి ఉత్సవ మూర్తులకు 108 కళాశాలతో అభిషేకం, శ్రీ సూక్తా పురుష సూక్త సహిత అభిషేకం, మంగళ స్నానం, విష్ణు సహస్రనామ పారాయణం, హారతి, మంత్రపుష్పం, 12న విశాఖ నక్షత్ర యుక్త అభిజిత్ లగ్న పుష్కరాంశ ముహూర్తాన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్, ఆరుట్ల ఉదయ్ రెడ్డి ,కల్లూరి వెంకట నరసింహారెడ్డి, క్రరె ఉపేందర్ గౌడ్, నారా నాగరాజు గౌడ్, క్రరె కరుణాకర్ గౌడ్ పాల్గొన్నారు

## గ్రామీణ పండుగలతో ప్రజల్లో మరింత ఐక్యత

రాజపేట, మే 4 (ప్రభాతవార్త)



గ్రామీణ ప్రాంతాల్లో జరిగే జాతర్లు పండుగలతో ప్రజల మరింత ఐక్యత స్నేహ భావం పెంపొందుతుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం రాజపేట మండలం పాముకుంట గ్రామంలో జరిగిన బొడ్రాయి ప్రతిష్ట, దుర్గమ్మ జాతర మహోత్సవ కార్యక్రమం ముగింపు సందర్భంగా ఆయన పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. కులాల, మతాలకతీతంగా ఇలాంటి జాతరలతో ప్రజల్లో సంతోషాలు వెల్లువిరుస్తాయని గ్రామానికి, ప్రజలకు ఆశీస్సులు మెండుగా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా రంగా నరేష్ గౌడ్ బీర్ల ఐలయ్యకు స్వాగతం పలుకుతూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు, పాల్గొన్నారు. అనంతరం సామూహిక వనభోజనాలలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

రాజపేట, మే 4 (ప్రభాతవార్త)



రాజాపేట మండలంనెమిల గ్రామంలోని ఇటీవల అనారోగ్య సమస్యతో మరణించిన నెమిల బిఆర్ఎస్ యూత్ నాయకులు కోకట్ల నరసింహులు కుటుంబ సభ్యులకు ఆదివారం సానుభూతి తెలిపి ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం, ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో నేమిల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మేక వెంకటేశ్వర రెడ్డి, పులి చంద్రమౌళి, మన్నే ప్రభాకర్, వరిమడ్ల బాలకృష్ణ, మోత్కుపల్లి బాలకృష్ణ , సుధం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

### 28 సంవత్సరాల తర్వాత చదువుకున్న పాఠశాలలో కలిసిన స్నేహితులు ప్రహరీ గోడ నిర్మాణం, బహుమతి ప్రకటించిన పూర్వ విద్యార్థులు



రాజాపేట, మే 4 (ప్రభాతవార్త)

రాజపేట మండలం నమిల ఉన్నత పాఠశాల 1995 96 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. చదువు నేర్పిన గురువులను మొదటగా సత్కారం చేసి పువ్వులు చల్లుకుంటూ స్వాగతం పలికారు. వేదికపైకి ఆహ్వానించి శ్రీ సరస్వతి మాత చిత్రపటాల ముందు జ్యోతి ప్రజ్వలన చేశారు. పూర్వ విద్యార్థులు తమ తీపి జ్ఞాపకాలను విద్య నేర్పిన గురువుల గూర్చి తెలిపి మరోసారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఉపాధ్యాయుల ఉపన్యాసం తమకు సంతోషాన్ని స్ఫూర్తినిచ్చిందన్నారు. ఉపాధ్యాయులకు పూలమాలలు, శాలువా, ప్రత్యేక జ్ఞాపకతో సత్కరించారు. ఆనందంగా సహపంక్తి భోజనాలు చేశారు. చదువుకున్న పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి, విద్యార్థుల చదువు కోసం సహకరించనున్నట్లు పూర్వ విద్యార్థులు హామీ ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నమిల భరత్ కుమార్ గౌడ్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ధర్మ గోవర్ధన్ రెడ్డి, రేకులపల్లి విఘ్నేశ్వర్ రెడ్డి,ఆరె బాలస్వామి గౌడ్, ఉప్పల రమేష్ లను సత్కరించగా, కార్యక్రమాన్ని నిర్వహణకి సేవలు అందించిన ఏసీరెడ్డి శోభ, పాల్వాయి నరసింహారెడ్డి, చింతకింది కరుణాకర్, మెండు సత్యపాల్ రెడ్డి లను సత్కరించారు. పూర్తిస్థాయిలో విద్యార్థులు పాల్గొనడం, ఆర్థికంగా సహకరించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. బండి ఉపేందర్ స్వాగతం ఉపన్యాసం పలకగా మేక రామ్ రెడ్డి వందన సమర్పణ చేశారు. మరో రెండేళ్లలో మరోసారి సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తీర్మానం చేసుకున్నారు.



## వడ్డె ఓబన్న ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలి





ఆలేరు మే 4 (ప్రభాతవార్త)

వడ్డే ఓబన్న ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణంలో వడ్డే ఓబన్న విగ్రహానికి ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముందుగా దుర్గమ్మ గుడి నుండి విగ్రహ ఆవిష్కరణ వరకు బైక్ ర్యాలీ చేపట్టారు. అనంతరం సభ అధ్యక్షులు వల్లపు ఉప్పలయ్య అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. స్థానిక సంస్థ ఎన్నికల్లో వడ్డెర సామాజ వర్గానికి పెద్దపీట వేస్తారని, యాదగిరిగుట్ట దేవస్థానం నందు ధర్మ సత్రం నిర్మించు కొరకు కృషి చేస్తానని, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాస పథకం కు ప్రాధాన్యత కల్పిస్తానని,, వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. గురుకులాలలో హాస్టల్లో ఎంట్రన్స్ లేకుండా ఉచిత విద్యను అందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జైపాల్, రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ,ఇరుగదిడ్ల వెంకటేష్, ఎత్తర అంతయ్య,లక్ష్మణ్,దండుగల వెంకటయ్య,బొంత సుధాకర్,వలపు వెంకటేష్, అంజయ్య,శ్రీను, దండుగల యాదగిరి, అశోక్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

తుర్కపల్లి, మే 4 (ప్రభాతవార్త)



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం పెద్దతండ, తిరుమలపూర్ గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. రైతులకు కుండల్లో త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, వారు ఉండటానికి కమ్ములతో షెడ్డు కానీ, టెంటు గాని వేసి నీడను కల్పించాలని అన్నారు. సెంటర్లలో వచ్చిన ధాన్యాన్ని ఆరబోసి ఆరిన తర్వాత తేమశాతం పరిశీలించి అట్టి ధాన్యాన్ని కాంటావేసి టాబ్లెట్ చేసి ధాన్యాన్ని లారీలో మిల్లులకు తరలించి త్వరగా ధాన్యం అప్లోడ్ కాగానే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని సెంటర్ ఇన్చార్జిలను ఆదేశించారు. రెండు సెంటర్లలో లారీలు రావడం లేదని రైతులు చెప్పగానే లారీ కాంట్రాక్టర్లతో అక్కడికక్కడే ఫోన్లో మాట్లాడి రెండు సెంటర్లకు లారీలను తప్పనిసరిగా పంపించాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు

## చల్లూరు లో ఘనంగా విగ్రహాల ప్రతిష్ఠ

రాజాపేట, మే 4 (ప్రభాతవార్త)



రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో ఆదివారం అక్క మహంకాళి, బీరప్ప, కామరాతి, చౌడలమ్మ, బుగ్గ పోచమ్మ విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అలంకరణ చేశారు.

# చేనేత హస్తకళ మేళా ను ప్రారంభించిన మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్



*సూర్యాపేట టౌన్, మే 4, ప్రభాత వార్త:*

పట్టణం లోని కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా వద్ద గల ఆర్య వైశ్య కల్యాణ మండపం లో చేనేత హస్త కళా మేళాను ప్రారంభించిన మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ , ఈ సందర్భంగా వారు మాట్లాడుచూ ఈ ఎక్సిబిషన్ లో మహిళలకు కావాల్సిన భాగల్పూరి చీరలు, బెంగాల్ కాటన్,చండేరీ చీరలు, మంగళగిరి చేనేత చీరలు, వన్ గ్రామ జ్యువలరీ మరియు యువతులకు కావాల్సిన జైపూర్ టాప్స్, లెగ్గింగ్స్ , డ్రెస్ మెటీరియల్ తో పాటు మగవారికి కావాల్సిన పొద్దుటూరు కాటన్ షర్ట్స్, పాయింట్స్, వరంగల్ లుంగీలు, టవల్స్ మరియు హౌస్ హోల్డ్ ఐటమ్స్ సరసమైన ధరలకు లభించేలా నిర్వాహకులు వినోద్ కుమార్, శ్రవణ్ ఏర్పాట్లు చేశారని, ఇట్టి అవకాశాన్ని పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ షఫి ఉల్లా, జిల్లా కాంగ్రెస్ నాయకులు కుమ్మరికుంట్ల లింగయ్య, అయూబ్ ఖాన్, గవ్వ కృష్ణ రెడ్డి, బచ్చు శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సూర్యాపేట



# తెలంగాణ వడ్డెర మేలుకొలుపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా బాలకృష్ణ

*నాగారం మే 4 ప్రభాతవార్తతెలంగాణ*



వడ్డెర మేలుకొలుపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఆలకుంట్ల బాలకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జరిపేట జైపాల్ తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డెర ల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న సేవకు గుర్తింపుగా పదవిని కట్టబెట్టినట్టు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వడ్డెర సంఘాలను ఐక్యం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు బాలకృష్ణ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఆలకుంట్ల ఉపేందర్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రూపాని రాజు రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ శివరాత్రి గోపి రాష్ట్ర కార్యదర్శి బండారి రాజు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈఢుల రమేష్ చంద్ర వెంకన్న మల్లయ్య సతీష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక కాంగ్రెస్ పాలనను అంతమొందించుటకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి

*బీబీనగర్, మే 4 ప్రభాతవార్త:*



కేసీఆర్ పాలన మాత్రమే తెలంగాణకు శ్రీరామరక్ష అని, ప్రజా వ్యతిరేక కాంగ్రెస్ పాలనను అంతమొందించుటకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇటీవల బిజేవైఎం జిల్లా నాయకులు దేవరుప్పల పృధ్వీరాజ్ బిజెపికి రాజీనామా చేయగా ఆదివారం మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి సమక్షంలో బీబీనగర్ తోపాటు లక్షీ మ్రదేవిగూడెం గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు దేవరుప్పల పృధ్వీరాజ్ తో పాటు దాదాపు యాభై మందికి పైగా బిఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా పైళ్ళ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ బీజేవైఎం జిల్లా నాయకులు దేవరుప్పల పృధ్వీరాజ్ వారి టీమ్ ను అభినందించి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. దేవరుప్పల పృధ్వీరాజ్ గారు మాట్లాడుతూ మండల శాఖ సూచనలతో అధికార పార్టీ వైఫల్యాలను ఎండగట్టి,నిత్యం ప్రజల్లో ఉంటూ,ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ సుధాకర్ గౌడ్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి, ,గాదె కవిత నరేందర్ రెడ్డి, చెంగల వెంకట కిషన్ రావు, పిట్టల అశోక్,మల్లగారి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు గోలి సంతోష్ రెడ్డి, నాయకులు మంచాల రవికుమార్, గోరుకంటి బాలచందర్, సుదర్శన్ రెడ్డి, పంజాల సతీష్ గౌడ్, కొలను దేవేందర్ రెడ్డి,జక్కి నగేష్. బి ఆర్ ఎస్ పార్టీలో చేరిన వారిలో,పెంచికల సత్యశివసాయిప్రసాద్, గోరుకంటి శివకుమార్,ఆకుల సాయి కుమార్, కాశబోయిన శ్రీనివాస్, ఉప్పలంచి నరేందర్, ఎండీ ఫసియుద్దీన్,రాగిరు భరత్ గౌడ్,ఉప్పలంచి రాజు, పారెల్లి నరేష్,ఉడుత దయాకర్,కుక్కునూరు సాయి చారి, దేవరుప్పల రాజ్ కుమార్,యర్రంశెట్టి నరేష్,మడిపడిగే శ్రీధర్, బోయినీ ప్రేమ్ రాజ్,మెగోటి పవన్,కుషంగుల ప్రవీణ్ ముదిరాజ్, సయ్యద్ అస్లాం,పెంచికల సాయిచంద్ర, పులిల మనోజ్,రామావత్ రాజ్ కుమార్, పంజాల ఫన్నీ గౌడ్, దేవరుప్పల ప్రదీప్ రాజ్, దేవరుప్పల రంజిత్, దేవరుప్పల నందీశ్వర్,దొంతి గణేష్, ఎండీ వాజిద్ అలీ, లక్షీ మ్రదేవి గూడెం గ్రామం నుండి జిల్కపల్లి బాలరాజ్, జిల్కపల్లి ఆగయ్య, జిల్కపల్లి రవీందర్,జాల కొండల్,మహేష్ మిరాలకృష్ణ, తదితరులు చేరారు.

# నేటి నుంచి పైలెట్ మండలాల్లో రెవిన్యూ సదస్సులుసమస్యల పరిష్కారం వైపు అడుగులు

*భువనగిరి, మే 4 ప్రభాతవార్త*

తెలంగాణ భూ పరిపాలనలో నూతన అయ్యానికి నాంది పలికిన భూభారతి చట్టాన్ని దశల వారీగా రాష్ట్ర వ్యాప్తంగా అమలు అమలు చేయడంలో భాగంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని మూడు మండలాలను పైలెట్ గ్రామాలుగా ఎంపిక చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆత్మకూరు మండలం, నల్గొండ జిల్లాలో నకిరేకల్ మండలం ,సూర్యాపేట జిల్లాలో గరిడేపల్లి మండలాలను పైలెట్ మండలాలుగా ఎంపిక చేశారు.గత నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు 4 జిల్లాల్లోని 4 మండలాల్లో నిర్వహించిన మాదిరిగానే సోమవారం నుంచి ఈనెల 20వ తేదీ వరకు ఉమ్మడి జిల్లాలో ఎంపికైన మండలాల్లో రెవెన్యూసదస్సులను నిర్వహించేందుకు అధికారులు కసరత్తు చేశారు. ప్రజా కోణంలో తీసుకువచ్చిన ఈ భూభారతి చట్టంపై ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కలిగించేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 73 మండలాల పరిధిలోరెవెన్యూ సదస్సులను నిర్వహించారు.భూభారతి చట్టంపై కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించడంతోపాటు ఆయామండలాల్లో భూ సమల్యపై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి పరిష్కరిచదిశగా రెవిన్యూ శాఖ అధికారులు అడుగులు వేస్తున్నారు. ఇదిలా ఉండగా ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని 73 మండలాల పరిధిలో 1138 రెవిన్యూ గ్రామాలు ఉన్నాయి అందులో యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 319 ,సూర్యాపేట జిల్లాలో 269, నల్గొండ జిల్లాలో 550 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. కాగా యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆత్మకూరు మండలాన్ని పైలెట్ మండలంగా ఎంపిక చేసి పూర్తిస్థాయిలో రెవెన్యూ సమస్యలను పరిష్కరించే దిశగా సంబంధిత సిబ్బందితో జిల్లా కలెక్టర్ సారధ్యంలో ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. 15 రోజులపాటు పైలెట్ మండలం గా ఎంపికైన గ్రామాల పరిధిలోని ప్రతి భూ సమస్యను క్షుణ్ణంగా పరిష్కరించే దిశగా అడుగులు వేసేందుకు పక్కా ప్రణాళికతో రెవిన్యూ శాఖ అధికారులు ముందుకు కదులుతున్నారు

# బలవంతపు చేరికలతో ప్రజలను మరోసారి మోసం చేస్తున్న బిఆర్ఎస్

*బీబీనగర్, మే 4 ప్రభాతవార్త:*



బలవంతపు చేరికలతో ప్రజలను మరోసారి మోసం చేసేందుకు బిఆ ర్ఎస్ పార్టీ ప్రయత్నాలు చేస్తు ందని బిజెవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి తరుణ్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధి లోని బీబీనగర్ తో పాటు లక్షి మ్రదేవిగూడెం గ్రామాల్లో బీఆం ఎస్ పార్టీలో చేరికలు ఎలాంటి ప్రజాభిమానంతో కాకు ండా బలవంతంగా జరిగినవే అని బిజెవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి తారుణ్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు.ఈ చేరికలలో పాల్గొన్నవారిలో చాలా మంది హిందుస్థాన్ ఇండస్ట్రీలో పని చేస్తున్న కార్మికులే అని, వీరిని బీఆర్టీయూ యూనియన్ నాయ కులు బెదిరింపులతో బీఆర్ఎ స్‌లోకి లాక్కెళ్లారని ఆయన ఆరోపించారు. పార్టీ రాజకీయ ప్రయోజనాల కోసం హెచ్ ఎస్ ఐఎల్ సంస్థ బీఆర్టీయూ నాయకుల సూచనల మేరకు కార్మికుల ప్యాటర్న్ మార్చడం, ఉద్యోగాలు తీసివేయడం వంటి చర్యలు తీసుకుంటుండటం బీజేపీ గమనించిందని, అవసరమైన సమయంలో కఠినంగా స్పందిస్తామని తెలిపారు.అసలు ప్రజల మనస్సుల్లో స్థానం కోల్పోయిన బీఆర్ఎస్ మళ్లీ అదే మోసపు రాజకీయాలు చేస్తూ, వాస్తవంగా ఎవ్వరూ చేరకుండా బలవంతపు చేరికలు చేసి ప్రజలను మోసగించడం చూస్తున్నామని ఎద్దేవా చేశారు.2024 అసెంబ్లీ ఎన్నికల్లో తీవ్ర పరాభవం, లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క స్థానాన్ని కూడా గెలవలేకపోయిన తర్వాత కూడా బీఆర్ఎస్ నాయకులకు బుద్ధి రాలేదని, బలవంతపు చేరికలతో శక్తిని సంపాదించాలన్న ప్రయత్నం వ్యర్థమని ఆయన హెచ్చరించారు.

# ఐకెపిల్లో కొనుగోళ్లు వేగవంతం చేయాలి

*భువనగిరి రూరల్ మే 4 ప్రభాతవార్త:*

ఐకెపి కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం పై ఎలాంటి ఆంక్షలు పెట్టకుండా తూకాలు వేగవంతం చేసి రైతులని ఆదుకోవాలని కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి అన్నారు. భువనగిరి మండలంలోని ఐకెపి సెంటర్లను ఆదివారం సందర్శించి వర్షాలకి తడిసిన ధాన్యాన్ని పరిశీలించి, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కోతలు మొదలై నెల రోజులు గడుస్తున్నప్పటికీ అధికారుల అలసత్వంతో కొనుగోలు కేంద్రాలలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని లారీల కొరత, హమాలీలు సమయానికి రాకపోవడం, తేమ పేరుతో అధికారులు గోనె సంచులు ఇవ్వకపోవడంతో రైతులు కొనుగోలు కేంద్రాల్లో రాత్రింబవళ్లు పడిగాపులు కాస్తున్నారని, దీనికి తోడు అకాల వర్షాలకు ధాన్యం తడిసి మొలకలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొనుగోలు వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాణిక్య రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు కేసాని శ్రీనివాసు, వెంకటేష్ యువ మోర్చా జిల్లా నాయకులు మణికంత, బాలకిషన్, రైతులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ఒత్తిడి మేరకే కుల గణనకు కేంద్రం సానుకూలం

చౌటుప్పల్, మే 4 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం కుల గణనతో పాటు జన గణన చేస్తామని ప్రకటించడం కాంగ్రెస్ పార్టీ విజయమని, రాహుల్, సోనియాగాంధీల ఒత్తిడి మేరకే బిజెపి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్‌గౌడ్ అన్నారు. ఆదివారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, దీంతో బిసిలకు రాబోయే రోజుల్లో మరిన్ని రిజర్వేషన్లు పెరిగే అవకాశం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుల ఒత్తిడి ఫలితమే ఈ నిర్ణయం అన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేసిందని, దీంతో ప్రధాని మోడీపై మరింత ఒత్తిడి పెరిగిందన్నారు. నేడు దేశంలోని అన్ని రాష్ట్రాలకు తెలంగాణ ప్రభుత్వం ఆదర్శంగా నిలుస్తుందని ఆమె తెలిపారు. కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు పాటుపడాలన్నారు.






## కాంటాలను వేగవంతం చేయాలి

:ఎంఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

చౌటుప్పల్, మే 4 ప్రభాతవార్త



ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యంను వేగవంతంగా కాంటాలు చేసి రైతులకు మెరుగైన సదుపాయాలను కల్పించాలని మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. ఆదివారం మల్కాపురం, నాగారం, అల్లాపురం, ఎనగంటితండా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించి తనిఖీ చేశారు. బస్తా 41 కేజీలు మాత్రమే తూకం వేయాలన్నారు. మరో రెండు రోజుల్లో వర్షాలు ఉన్నందున కాంటాలను వేగవంతం చేయడంతో పాటు కాంటాలు చేసిన ధాన్యం బస్తాలను వెంటనే మిల్లర్లకు తరలించాలన్నారు. రైతులు పండించిన పంటలను పూర్తి స్థాయిలో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఎలాంటి అపోహలకు పోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎంసి వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్లు కరంటోతు శంకర్ నాయక్, ఎండి.గౌస్ ఖాన్, పబ్బు శ్రీకాంత్‌గౌడ్, బోయ వెంకటేష్, మునుకుంట్ల రాజు చందు, తదితరులున్నారు.

# అభినయ శ్రీనివాస్ కు గద్దర్ ఐకాన్3024 అవార్డ్

## యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు వాసికి అరుదైన పురస్కారం

భువనగిరి, మే 4 ప్రభాతవార్త



:ఉస్మానియా క్యాంపస్ లో ఉదయించిన కిరణమా వంటి ఉద్యమ గీతాన్నిరాసి యావత్ తెలంగాణ ఉద్యమాన్ని ఉగ్రరూతలూగించి, మలిదశ తెలంగాణ సాంస్కృతికోద్యమంలో కీలక భూమిక పోషించిన మోత్కూర్ వాసి అభినయ శ్రీనివాస్ కు గద్దర్ ఐకాన్ 2024 అవార్డు దక్కింది.. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండల కేంద్రానికి చెందిన అభినయ శ్రీనివాస్ హైదరాబాదులోని బిర్లా మందిర్ ప్రాంగణంలోని భాస్కర్ ఆడిటోరియంలో తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ వారి ఆధ్వర్యంలో జరిగిన సాయిలేఖ్య ఫౌండేషన్ వారి 32వ వార్షికోత్సవ కార్యక్రమంలో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ చేతుల మీదుగా ..అభినయ శ్రీనివాస్ కు అవార్డును అందజేశారు. గతంలో కూడ అభినయ శ్రీనివాస్ కు మంచి గుర్తింపు తెచ్చిన రచనలు పాటలు ఇవి . అందులో కొన్ని 2005లో వచ్చిన నిరీక్షణ సినిమాలోని ధేఖో ధేఖో భాయ్ అనేపాట ద్వారా సినీరంగ ప్రవేశం చేసి గోరింటాకు, నవ వసంతం,దొంగల బండి, సవాల్, భీమిలి కబడ్డీ జట్టు, మంచివాడు,వెంకటాద్రి, అధినేత, సమర్థుడు, సేవకుడు, జై తెలంగాణ విడువాములోడు కాదు, నచ్చావ్ అల్లుడు, ఎస్.ఎం.ఎస్., వీర, పోరుతెలంగాణ, జలక్, మా వూరి మహర్షి, మిస్టర్ లవంగం, పున్నమినాగు, విజయదశమి, ఫస్ట్ లవ్, వాడే కావాలి కాకతీయుడు,వైభవం వంటి 50కు పైగా సినిమాలలో అనేక పాటలు రాశారు.గోరింటాకు సినిమాలోని అన్నావెల్లెలి అనుబంధంజన్మజన్మల సంబంధం పాట మంచి గుర్తింపునిచ్చింది. తెలంగాణ సంగతులు, ఆఖరి మోఖ, ఔర్ ఏక్ ధక్కావంటి తెలంగాణ పాటల సీడీలు రూపొందించారు. ఉద్యమం కోసం రాసిన ఉస్మానియా క్యాంపస్ లో ఉదయించినకిరణమా వీర తెలంగాణమా పాట మంచి గుర్తింపునిచ్చింది. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు పట్నం మహేందర్ రెడ్డి, తెలంగాణ టూరిజం శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, అవార్డులో కమిటీ అధ్యక్షులు అలేఖ్య, పలువురు తెలంగాణ రచయితలు, గాయకులు అశేష సంఖ్యలో హాజరై ఉద్యమ,సినీ గేయ రచయిత అభినయ శ్రీనివాస్ నుఅభినందించారు.

# చెస్ పోటీలు విద్యార్థులలో మేధాశక్తిని పెంచుతాయి

సూర్యాపేట టౌన్, మే 4, ప్రభాతవార్త



:చెస్ పోటీలు విద్యార్థులలో మేధాశక్తిని పెంచుతాయని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి క్రపాకర్ అన్నారు. ఆదివారం స్థానిక టిటిడి కళ్యాణ మండపం లో ఉమ్మడి నల్గొండ జిల్లా అండర్ 15,9 విద్యార్థులకు నిర్వహించిన చెస్ పోటీలను జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలైన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి క్రపాకర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి పోటీలలో గెలుపొందిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపిస్తామని అన్నారు. విద్యార్థులు నేటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలని, ఎఐ టెక్నాలజీ నేర్చుకోవాలని అన్నారు. త్వరలోనే విద్యానగర్ లో ఉచితంగా చెస్ నేర్పించడానికి సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తామని అన్నారు.అండర్ 15 బాలుర విభాగంలో ప్రథమ బహుమతి లోకమాన్య చారి, ద్వితీయ బహుమతి అఖిలేష్, తృతీయ బహుమతి గౌతమ్, అండర్ 15 బాలికలు ప్రథమ బహుమతి రమ్య, ద్వితీయ బహుమతి ఇందిర, తృతీయ బహుమతి సాయి సాత్విక గెలుపొందారు. అండర్ 9 బాలుర విభాగంలో ప్రథమ బహుమతి ఆర్యన్ వర్మ, ద్వితీయ బహుమతి పవన్ ప్రసాద్, తృతీయ బహుమతి జతిన్ రెడ్డి గెలుపొందారు. అండర్ 9 బాలికల విభాగంలో పున్న కోమల గెలుపొందారు. గెలుపొందిన విజేతలకు షీల్డ్, మెమొంటో లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి సతీష్ కుమార్, కోశాధికారి మురళి, గండూరి శ్రీధర్, దేవరశెట్టి శ్రీకాంత్, వెంకటమురళి, నర్సింగరావు, రాజశేఖర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

మద్దిరాల/ మే 4: ప్రభాతవార్త:



ప్రజలందరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు ఆదివారం మండల పరిధిలోని పోలుమల్ల గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ కంఠమహేశ్వర స్వామి సురమాంబ దేవి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం గౌడ కులస్తులు గిరిధర్ రెడ్డిని ఘనంగా శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో చిలువేరు లింగరాజు మహేష్ చంద్రారెడ్డి మల్లారెడ్డి పాక అమృతమల్లు మల్లయ్య పశుల అశోక్ వెంకన్న మధు తదితరులు ఉన్నారు

# విగ్రహ ప్రతిష్టకు భూమి పూజలో పాల్గొన్న రవీంద్ర కుమార్

దేవరకొండ, మే 04, ప్రభాతవార్త:

మండలంలోని కమలాపురం గ్రామంలో ఆదివారం ఈదమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కోసం భూమి పూజ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి దయతో నియోజకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షి ంచారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, రవీందర్ రెడ్డి, రేపాని ఇద్దయ్య, నర్రా బాలు, బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ తులసిరామ్, వాడిత్య బాలు, నర్రా భాను, సైదులు తదితరులు ఉన్నారు.



# బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ మండల అధ్యక్షుల ఎన్నిక

నాగార్జునసాగర్ ప్రభాతవార్త మే 4

ఆదివారం నల్గొండ బిజెపి కార్యాలయంలో ఎంపీ రఘునందన్ ఆధ్వర్యంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి అధ్యక్షత జరిగిన సమావేశంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ లను, అదేవిధంగామండల అధ్యక్షులను ఎన్నుకున్నారు. నల్గొండ జిల్లా బిజెపి కౌన్సిల్ మెంబర్ గా నాగార్జున సాగర్ కు చెందిన గణేష్ తంగరాజు, మండల అధ్యక్షులుగా ఎర్రబోయిన రాజు ఎన్నికయ్యారు. వీరికి ఎంపీ రఘునందన్, జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి నియామక పత్రాలు అందజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధితోపాటు ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించడంలో తన వంతు కృషి చేస్తామని వారన్నారు.



# ప్రభుత్వ నిరక్ష్యం వల్లనే నేతన్నల ఆత్మహత్యలు

### బత్తుల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ

సిరిసిల్ల టౌన్ ,ప్రభాతవార్త



ప్రభుత్వం నిరక్ష్యం వల్లే నేతన్నల ఆత్మహత్యలు జరుగుతున్నాయని సిఐటియు పవర్లు వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ అన్నారు.ఆత్మహత్య చేసుకున్న బత్తుల విట్టల్ కుటుంబాన్ని సిఐటియు ఆధ్వర్యంలో ఆదివారం పరామర్శించారు.ఈ సందర్భంగా సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ మాట్లాడుతూ సిరిసిల్లలో ప్రభుత్వం , అధికారులు అనుసరిస్తున్న నిరక్ష్య వైఖరి కారణంగానే నేతన్నల ఆత్మహత్యలు పునరావృతమవుతున్నాయని ఒకవైపు నేత కార్మికులకు ఉపాధి కల్పించి అన్ని విధాల ఆదుకుంటామని చెబుతున్న ప్రభుత్వం , అధికారుల అలసత్వం కారణంగానే ఆత్మహత్యల పరంపర కొనసాగుతుందని మండిపడ్డారు. సిరిసిల్లలో నేతన్నలకు ఉపాధి కల్పించి ఆత్మహత్యలను నివారించాలని పెద్ద ఎత్తున పోరాటం చేసిన సందర్భంగా గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో హైదరాబాదులోని పబ్లిక్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉత్పత్తి చేయించిన బతుకమ్మ చీరల వలన కొంతమంది పెట్టుబడిదారులు , పెద్దపెద్ద యజమానులకు మాత్రమే లబ్ధి చేకూరిందని మా ప్రజా ప్రభుత్వంలో మహిళా పొదుపు సంఘాల మహిళలకు 63 లక్షల మందికి ఒక్కరికి రెండు చీరలు చొప్పున 1 కోటి 30 లక్షల చీరలను ఉత్పత్తి చేయించి నేతన్నలకు నిరంతరం ఉపాధితో పాటు మెరుగైన వేతనాలు వచ్చే విధంగా చర్యలు చేపడతామని ప్రకటించి చీరల ఆర్డర్ ఇవ్వడం జరిగింది అన్నారు.ఇప్పటికీ తమ కష్టంతో చీరలను ఉత్పత్తి చేసే పవర్లూమ్ , వార్పిన్ , వైపని అనుబంధ రంగాల కార్మికులకు కూలీ నిర్ణయించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్లలో ఇప్పటికే దాదాపు 16 మంది నేతన్నలు ఆత్మహత్య చేసుకొని చనిపోయారని రాష్ట్రంలో చేనేత జౌళి శాఖ మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు గత నెల రోజుల క్రితం మొదటిసారి సిరిసిల్లకు అప్పెరల్ పార్క్ లో గార్మెంట్ యూనిట్ ప్రారంభానికి వచ్చేసి కనీసం నేతన్నల సమస్యలు తెలుసుకోలేదని ఆత్మహత్యలు చేసుకుని చనిపోయిన కుటుంబాలను పరామర్శించలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సిరిసిల్లలో నేతన్నల సంక్షేమంపై దృష్టి పెట్టి సంబంధిత చేనేత జౌళి శాఖ అధికారులను ఆదేశించి సిరిసిల్లలో నేతన్నల ఆత్మహత్యలు పునరావృతం కాకుండా సత్వరం సమస్యలన్నింటినీ పరిష్కరింపజేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిరిమల్ల సత్యం , బాస శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు ఐలయ్యకు ఆహ్వానం

ఖమ్మం రూరల్ : ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు రూరల్ మండల పరిధిలోని మంగళ గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కవి రచయిత పంజాల ఐలయ్యకు ఆహ్వానం అందింది. ఈ నెల 10, 11 తేదీలలో ఏలూరులో జరిగే ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు శ్రీ శ్రీ కళావేదిక పట్టాభిషేక మహోత్సవానికి ఆహ్వానం అందించారు . ప్రపంచ కవితోత్సవం, సాహిత్య సదస్సుల లో ఐలయ్య పాల్గొననున్నారు. ఈ

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య: ఎమ్మెల్యే

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య లభిస్తుందని స్థానిక ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామంలో పిఎంశ్రీ నిధులు 32 లక్షలతో నిర్మించబోయే సైన్స్ ల్యాబ్ కు ఆదివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన వ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహిస్తుందని తెలిపారు. మండలములో పదవతరగతి విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థల కంటే దీటుగా అంతర్జాతీయ స్థాయిలో విద్యా ప్రమాణాలు పెంచడానికి పాఠశాల లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. విద్యార్థులు పాఠాలు వినడంతో పాటు పరిశోధనలు సైతం చేయడానికి సైన్స్ ల్యాబ్ లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించడంలో గ్రామస్థులు చొరవచూపాలని పిలుపునిచ్చారు. పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులకు కావలసిన నిధులు మంజూరు చేయడంలో ముందుంటానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. పెండింగ్ లో ఉన్న ఎల్ఎం 11/6 కాల్వ పనులు పూర్తిచేయడానికి రూ. 3.19 కోట్లు మంజూరు అయినట్లు సూచించారు. మండలములో ఉన్న అసంపూర్తి పనులను వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని చరవాణి ద్వారా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో మాట్లాడారు. ఎన్నో ఏండ్ల నుండి వేచి చూస్తున్న ఎల్ఎం 11/6 కాల్వ పనులు పూర్తి అవడానికి నిధులు మంజూరు పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. గాలిపెల్లి గ్రామములో ఉపాధి హామీ నిధులతో నిర్మించబోయే సిసి రోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసుల వెంకటి, రాజేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నవీన్ రెడ్డి, ప్రసాద్, రజినీకాంత్, నర్సింగం, కడగండ్ల తిరుపతి, వెంకటరెడ్డి, రవి, రాజేశం, ఎంఈఓ, డిఈ, ఏఈ, ఎచ్ఎం నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలను పూర్తిస్థాయిలో ప్రభుత్వం చేస్తుంది

### కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్

సిరిసిల్ల టౌన్ ,ప్రభాతవార్త



జిల్లాలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతుల నుండి ధాన్యాన్ని ప్రభుత్వం పూర్తిస్థాయిలో సేకరిస్తుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ అన్నారు. ఆదివారం ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో ప్రకాష్ మాట్లాడుతూ రైతుల నుండి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి సకాలంలోనే చెల్లింపులను జరుపుతున్నాయని అన్నారు. ప్రతి మండలంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కొత్త కొనుగోలు కేంద్రం కూడా ప్రారంభించి రైతుల పండించిన పంటను ఐకెపి మెప్మా ద్వారా కొనుగోలు ప్రభుత్వం చేస్తుంది అన్నారు. మండలాలు గోదాంలలో పూర్తిస్థాయిలో దాన్ని నిల్వ చేయడం జరిగిందన్నారు అప్రూవల్ పార్కులో గోదాములను తీసుకొని ధాన్యం నిల్వ చేయడం జరుగుతుందన్నారు . రాహుల్ గాంధీ చేసిన జూడో యాత్రలో బీసీ కులగణన ప్రకటించడంతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో రాహుల్ గాంధీ ప్రకటనను నిర్ణయాత్మకంగా తీసుకొని కులకనన్న చేపట్టి అసెంబ్లీలో తీర్మానం చేసి స్పీకర్ ద్వారా కేంద్రానికి ఆమోదం తెలుపడానికి పంపడం జరిగింది అన్నారు. ఢిల్లీలో జంతర్ మంతర్ 18 రాష్ట్రాల సీఎంలతో కులగణమా చేయాలని ధర్నా చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ఆలోచన తోనే బిజెపి ప్రకటన చేసిందన్నారు. కుల గణనపై చిత్తశుద్ధి బిజెపికి ఉంటే వెంటనే సర్వే నిర్వహించి కుల గణనను చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆకునురి బాలరాజు, ఆడెపు చంద్రకళ, కల్లూరి చందన, అన్నల్దాస్ బాను, వంతడుపుల రాము, అడగట్ల శంకర్, నారాయణ, వెంకటేశం, బొద్దుల శ్రీనివాస్, నక్క నరసయ్య, ఎక్కల్ దేవి ఆంజనేయులు ఎండి అఫాన్ పాల్గొన్నారు.

# బాపు బాగున్నావే... మాజీ ఎమ్మెల్యే పలకరింపు



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

బ్బాపు అందరూ బాగున్నారా, ఆరోగ్యం ఎలా ఉందని క్షేమ సమాచారం అడిగిన మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్. ఇల్లంతకుంట మండలంలోని వెంకట్రావుపల్లె గ్రామంలో మండుటెండలో మధ్యాహ్నం వేల మర్రి చెట్టు కింద సేద తీరుతున్న పెద్ద మనుషులతో ఆదివారం కాసేపు ముచ్చటించారు. అటుగా శుభకార్యానికి వెళుతున్నరసమయి బాలకిషన్ ఆగి వారితో కాసేపు ముచ్చటించి వారి బాధలు అడిగి తెలుసుకున్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా బయటకు వెళ్ళకూడదని సూచించారు. వారితో పాటు ఇల్లంతకుంట మండల బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి ఉన్నారు.

# యాదవ సంఘ భవనం ప్రారంభోత్సవం



గంభీరావుపేట, ప్రభాతవార్త:

రాజుపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన యాదవ సంఘ భవనాన్ని యాదవ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కొక్కు దేవేందర్ యాదవ్ ఆదివారం ప్రారంభించారు. యాదవుల ఐక్యత తో ఉండి కావాల్సిన హక్కులు పోరాడి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. యాదవ కులస్తులంతా ఐక్యమత్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని అప్పుడే సమాజంలో యాదవులకు గౌరవం లభిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆ దిశగా ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో యాదవ సంఘానికి చెందిన పలువురు నాయకులు సభ్యులు పాల్గొన్నారు. యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన దేవేందర్ యాదవ్ ను ఘనంగా సన్మానించారు.

# జన్మదిన వేడుకకు హాజరైన ఎమ్మెల్యే



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

గ్రాలిపెల్లి గ్రామంలో ఆదివారం జరిగిన జన్మ దిన వేడుకలో ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి మనమరాలి జన్మదిన వేడుకకు హాజరై చిన్నారికి శుభాశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో పసుల వెంకటి, ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, ఎలగందుల ప్రసాద్, వెలిశాల జ్యోతి, ఆకుల వెంకన్న, కేశవరెడ్డి, ఆనంద్ రెడ్డి, స్వప్న కరుణాకర్ రెడ్డి , పాశం రాజేందర్ రెడ్డి, ఎం నవీన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అల్లెపు రజనీకాంత్, కొమ్ముల నర్సింగం, ఎల్లారెడ్డి, సంపత్ రెడ్డి, రమేష్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, పులి కృష్ణ, సుధగోని లక్ష్మీ నారాయణ గౌడ్, కడగండ్ల తిరుపతి, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు గేదె మృతి..

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త..

మండలం సారంపల్లి గ్రామానికి చెందిన రాముల లింగయ్యకు చెందిన గేదె పిడుగుపాటుతో మృతి చెందింది. ఆదివారం సాయంత్రం ఈదురు గాలులు, ఉరుములతో కూడిన వర్షం పడగా పొలం వద్ద చెట్టుకు కట్టేసి ఉన్న గేదెపై పిడుగు పడింది. పిడుగుపాటుతో గేదె మృతి చెందడంతో రైతు లింగయ్య బోరున విలపిస్తున్నారు. రైతుకు దాదాపుగా లక్ష రూపాయల వరకు నష్టం జరిగింది. గేదెను కోల్పోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు..

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



వాణి నికేతన్ పాఠశాలలో ఆదివారం 20042005 విద్యా సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. పాఠశాలలో తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు తూముకుంట్ల మోహన్ రెడ్డి, సార్ మల్లేశం, ప్రధానోపాధ్యాయులు తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు అంతగిరి బాల పోచయ్య, ఎర్రోజు బ్రహ్మాచారి, చేరాల రాజు, మద్దికుంట కనకయ్యలతోపాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# మైనర్లు వాహనాలు నడిపితే రూ. 25 వేలు జరిమానా

## నిబంధనలు పాటించకపోతే చర్యలు ఎస్పీ నరసింహ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

మైనర్లకు వాహనాలు ఇవ్వడం ప్రమాదం.రోడ్డు నిభందనలు, మోటారువాహన చట్టం ప్రకారం మైనర్స్ వాహనాలు నడపడం నిషేదం. మైనర్స్ డ్రైవింగ్ చేస్తూ ఒకసారి పట్టుబడితే వారికి 25 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వడం కుదరదు అని జిల్లా ఎస్పి నరసింహ ఒక ప్రకటనలో తెలిపినారు. రోడ్డు భద్రత ప్రమాదాల నివారణలో భాగంగా ప్రభుత్వాలు కఠిన చట్టాలను, నిబంధనలను రూపొందించాయి అన్నారు. ప్రభుత్వ నిబంధనలను పోలీసు శాఖ పటిష్టంగా అమలు చేస్తుంది అన్నారు. కొత్త నిబంధనల ప్రకారం మైనర్ డ్రైవింగ్ కు గరిష్ఠంగా 25 వేల రూపాయల వరకు జరిమానా ఉంటుంది, తల్లిదండ్రులను కూడా కోర్టులో హాజరు పరుస్తాం అన్నారు. డ్రైవింగ్ చేస్తూ మైనర్స్ ఒకసారి పట్టుబడితే వారి వివరాలను రవాణా శాఖ వారికి పంపుతాం అని హెచ్చరించారు. మైనర్లు డ్రైవింగ్ చేస్తు దొరికితే తల్లిదండ్రులు లేదా వాహన యజమానులపై చర్యలు ఉంటాయని లైసెన్స్ చేయడం, భారీగా జరిమానా విధించడం, జైలుకు పంపడం జరుగుతుంది అన్నారు. 25 ఏళ్ల వయసు వచ్చే వరకు మైనర్ డ్రైవింగ్ లైసెన్స్ పొందడానికి అవకాశం ఉండదు అన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతిరోజూ వాహనాలు తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. పట్టుబడ్డ మైనర్స్ కు కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు ఇకనుండి నూతన నిభందనలు ప్రకారం చర్యలు ఉంటాయన్నారు. కాబట్టి, మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా, మైనర్ల డ్రైవింగ్‌ను ప్రోత్సహించకుండా తల్లిదండ్రులు, వాహన యజమానులు బాధ్యత వహించాలని ఎస్పి సూచించారు.

సీ జ్



# నీట్ పరీక్షకు 859 మంది హాజరు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



సూర్యాపేటలో ఆదివారం నిర్వహించిన నీట్ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తెలిపారు. కలెక్టర్ ఏప్పటికప్పుడు నీట్ పరీక్ష నిర్వహణ విధానం, విద్యార్థుల హాజరు వివరాలను అధికారుల నుండి తెల్సు నిర్వ హిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు నమోదు కాలేదని తెలిపారు. జిల్లాలో మొత్తం 890 మందిలో 859 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు, 31మంది గైర్హాజరయ్యారని తెలిపారు. జిల్లాలో 04 పరీక్ష కేంద్రాలలో నీట్ పరీక్ష శాంతియుత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించబడిందని కలెక్టర్ తెజస్ ఒక ప్రకటన లో వెల్లడించారు.

# మహనీయులను స్మరించుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావుఘనంగా భగీరథ మహర్షి జయంతి

భువనగిరి, మే 4 ప్రభాతవార్త:



మహనీయులను స్మరించుకొని వారి ఆశయాలను నేటి సమాజం స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు అన్నారు. శ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను ఆదివారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ వేడుకలల్లో వివిధ శాఖల అధికారులు, ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి, భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆనాడు భగీరథుడు ఘోర తపస్సు ద్వారా అవిశ్రాంతంగా కృషి చేసి ఆకాశ గంగను ఆకాశం నుండి భూవి పైకి తెచ్చాడని పురాణ ఇతిహాసాలలో పేర్కొనబడిందని అన్నారు. ఏదైనా కష్టమైన కార్యం సాధించాలంటే మహర్షి భగీరథుడి కృషిని ప్రస్తావిస్తూ, ఆ స్ఫూర్తితో ముందుకు సాగాల్సిందిగా ఇప్పటికీ పెద్దలు సూచిస్తారని గుర్తు చేశారు. మహనీయులను స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో సమాజ హితానికి పాటుపడేందుకు వీలుగా ప్రభుత్వం మహనీయుల జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా మహనీయుల ఆలోచనా విధానాలతో నేడు మనమంతా ముందుకు సాగితే సమాజం సత్వర అభివృద్ధి సాధించేందుకు, రుగ్మతలు దూరం అయ్యేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి యాదయ్య, బీసీ సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# హనుమాన్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి



మిర్యాలగూడ, మే 4 ప్రభాతవార్త

ఈనెల 23న నిర్వహించే హనుమాన్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని హనుమాన్‌యూత్‌కమిటి పేర్కొంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎన్ఎస్‌పి క్యాంపు శాంతినగర్‌లోని శ్రీ సీతారామాంజనేయస్వామి అలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా పూజా కార్యక్రమాలు, అభిషేకలు, అకు పూజ, నవగ్రహహోమం, మన్యసుక్త మహారుద్రహోమం, అపమృత్యు, మృత్యుంజయ హోమం, రామరక్ష హోమం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం స్వామి శోభయాత్ర పూరవీధులగుండా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలోతరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.

# పశువైద్య శాఖలో పత్తాలేని నట్టల నివారణ మందులు

## అందినకాడికి దోచుకుంటున్న మెడికల్ నిర్వాహకులుఆగమాగం అవుతున్న జీవాల కాపరులుపట్టించుకోని అధికార యంత్రాంగంపొంచి ఉన్న సీజన్ వ్యాధుల ముప్పుగొర్రెల్లో నిలిచిన ఎదుగుదగోళ్ళుమంటున్న గొల్ల కురుమలు

భువనగిరి, మే 4 ప్రభాతవార్త:

దివాలా ఎదుగుదలకు దోహదపడే నట్టల నివారణ మందులను పంపిణీ చేపట్టకుండా ముచ్చటగా మూడేళ్లు అటకెక్కించారు. ఫలితంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని యాదాద్రి భువనగిరి, సూర్యాపేట ,నల్గొండ జిల్లాల పరిధిలో వేలాది కుటుంబాలు జీవాల పెంపకం పై ఆధారపడి జీవన పోరాటం సాగిస్తున్నారు .ఈ వృత్తిని తరతరాలుగా కులవృత్తిగా ఎంచుకొని జీవనం కొనసాగిస్తున్నారు . నమ్ముకున్నవృత్తిని వదల లేక గ్రామీణ ప్రాంతాల్లో గొల్ల కర్మలు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ కరిసే విష సర్పాలను లెక్కచేయకుండా మడుగు మత్కుల్లోని మురికి నీటితోనే దాహార్తిని తీర్చుకుంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటున్న జీవాలు కళ్ల ఎదుటనే అంటు వ్యాధులు ప్రబలి మృత్యువాత పడుతున్న సంఘటనలు సైతం లేకపోలేదు . యాదాద్రి భువనగిరి జిల్లాలో 4 లక్షల47వేల 331గొర్రెలు, 83వేల 783 మేకలు ఉండగా ,సూర్యాపేట జిల్లాలో 779920గొర్రెలు, 1,40,000 మేకలు ,నల్లగొండ జిల్లాలో 12.50 లక్షల జీవాలు ఉన్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి . వీటి సంరక్షణ కోసం యాదాద్రి భువనగిరి జిల్లాలో మూడు ప్రాంతీయ పశు వైద్యశాలలు, 31 ప్రైమరీ వెటర్నరీ సెంటర్లు, 40 సబ్ సెంటర్లు జిల్లా పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి .ఇది ఇలా ఉండగా ప్రధానంగా మూగజీవాల్లో అధికారులునట్టల మందులను జీవాలకు వేస్తారు. గత 3సంవత్సరాలుగా ఈ మందులను సరఫరా చేయడం లేదు. దీంతోఅవి అనారోగ్యంబారినపడిమృత్యువాతపడుతున్నాయని గొర్రెల కాపరులువాపోతున్నారు. ముఒఖ్యంగా వానాకాలం సీజన్ ప్రారంభంలోనూ,వేసవి సీజన్ ముగిసి నీరు ఇంకిపోయే దశలో నట్టల బెడదఎక్కువగా ఉంటుంది. జీవాల దాహార్తిని తీర్చుకోవడానికి జీవాల కాపర్లు మురికిగుంతల నీటిని కాపాల్సిన దుస్థితి నెలకొనడంతో వాటి కడుపులోకి నట్టలు చేరుతున్నాయి.కాగా నట్టలు జీవాల్లో పోషక పదార్థాలను, రక్తాన్నిస్వీకరించి రక్తహీనతకు గురిచేస్తాయి. తరచూ విరేచనాలు కావడం, ఆకలిలేమి, పొట్టిందికి జారి ఉండడం, దవడల మధ్య నీరుచేరడం తదితర లక్షణాలు కనిపిస్తాయి.ఎంత మేసినా జీవాలు బక్కచిక్కి అనారోగ్యంపాలవుతుండడంతో.వ్యాధి నిరోధక శక్తి తగ్గి నిరసించి పోతున్నాయి.ఇలాంటి పరిస్థితుల్లో ఇతర వ్యాధులు వచ్చే అవకాశాలు లేకపోలేదు. తీగ పురుగులు, పేగు పురుగులు, నల్ల పారుడు పురుగులు,కొరడా పురుగులు ఇవన్నీ ఏలిక పాములు. జలగల్లో పొట్టిజలగలు, కార్జ్యపు జలగలు, రక్తపు జలగలు అనే రకాలుఉంటాయి. వీటితో పాటు బద్దె పురుగులు కూడా జీవాలనుఆశించి వాటి ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తుంటాయి.ఏం జరుగుతుంది?జీవాల కాలేయం, ఊపిరితిత్తులు, ప్రేవులు, జీర్ణాశయం, ఇతఅంతర్గత అవయవాల్లో నట్టలు స్థావరాన్ని ఏర్పా ంచేసుకుంటాయి. ఇవి గొర్రెలు, మేకల్లోని పోషకాలను, రక్తాన్నిహరిస్తాయి. దీంతో జీవాలు రక్తహీనతకు గురవుతాయి. గొర్రెలుబరువు పెరగవు. ఎంత మేపినా






చిక్కిపోతుంటాయి. మేత తినవు.పొట్ట లావుగా ఉంటుంది. దవడ కింద నీరు చేరుతుంది.విరేచనాలు అవుతుంటాయి. కొన్ని సందర్భాల్లో అజీర్ణం, అధికదాహం, ముక్కునోటి నుంచి రక్తం కారడం, కడుపుబ్బరం, దగ్గువంటి లక్షణాలు కూడా కన్పిస్తాయి. సాయంత్రం వేళ దవడ కిందిభాగం వాస్తుంది. ఉదయానికి తగ్గిపోతుంది. ఎన్ని రకాల జబ్బులు వ్యాప్తికి ప్రధాన కారణం నట్టల నివారణ మందులను తాగించకపోవడమే. ఇంతటి ప్రాధాన్యత కలిగిన నట్టల నివారణ మందులను తాగించే కార్యక్రమాన్ని నిలిపివేసిన అధికార యంత్రాంగం వాస్తవ పరిస్థితులను ప్రభుత్వం దృష్టి తీసుకుపోయి వేలాది కుటుంబాలు ఆధారపడ్డ జీవాల పెంపకం దారులు నష్టపోకుండా ప్రత్యామ్నాయ చర్యలు ఏ మేరకు తీసుకుంటారో వేచి చూడాల్సిందే